ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -147 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 16 మార్చి 2025

# స్వచ్ఛాంధ్ర సాధిద్దాం సహకరించండి..



**45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను జగన్ వారసత్వంగా ఇచ్చి వెళ్లారు: సీఎం చంద్రబాబు**

**పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం**

**స్థానికులతో ముఖాముఖి నిర్వహించిన సీఎం చంద్రబాబు**

**జగన్ కనీసం మురికి కాలువల్లో పూడిక కూడా తీయించలేదని విమర్శలు**

**తణుకు,మార్చి 15ఆంధ్ర ప్రగతి:** పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో ఇవాళ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు స్థానికులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్ ఐదేళ్ల పాలనలో కనీసం మురికి కాలువల్లో పూడిక కూడా తీయించలేదని విమర్శించారు. 45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను జగన్ వారసత్వంగా ఇచ్చి వెళ్లారని ఎద్దేవా చేశారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తన జీవితాశయం అని స్పష్టం చేశారు. ప్రజల ఆహార అలవాట్లు మారడంతో వ్యాధులు పెరిగాయని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2లో...




## 2029 ఎన్నికలు లక్ష్యంగా పనిచేయాలి

**కడపలో మహానాడులో మహిళలే కీలకం**

**తణుకు సభలో పార్టీ శ్రేణులకు బాబు సూచన**

### జాతీయ విద్యావిధానం హిందీని

# బలవంతంగా రుద్దలేదు

**అలాంటప్పుడు దానిని వ్యతిరేకించడం సరికాదు**

**ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ వెల్లడి**

**జయకేతనం సభలో పవన్ చేసిన వ్యాఖ్యలపై దుమారం**

**సోషల్ మీడియాలో స్పందించిన జనసేనాని**

**ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శలు**



**అమరావతి,మార్చి 15ఆంధ్ర ప్రగతి:** జాతీయ, సాంస్కృతిక సమైక్యతను సాధించడంలో భాషను బలవంతంగా రుద్దడం లేదా గుడ్డిగా వ్యతిరేకించడం రెండూ సహాయపడవని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తాను హిందీ భాషకు వ్యతిరేకం కాదని, దానిని తప్పనిసరి చేయడాన్నే వ్యతిరేకించానన్నారు. జాతీయ విద్యా విధానం-2020లో హిందీని తప్పనిసరి చేయనప్పుడు, బలవంతంగా రుద్దుతున్నారంటూ అసత్య కథనాలు వ్యాప్తి చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని ఆయన విమర్శించారు. "జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం, విద్యార్థులకు ఒక విదేశీ భాష, తమ మాతృభాషతో సహా రెండు భారతీయ భాషలను నేర్చుకునే అవకాశం ఉంది.

మిగతాది 2లో...

### ముఖ్యమంత్రులకు

# మోదీ పెద్దన్న



**ప్రధానిని కలవడంలో రాజకీయం ఏముంటుందన్న రేవంత్ రెడ్డి**

**కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కొనసాగించాలని వ్యాఖ్య**

**మార్చి 15ఆంధ్ర ప్రగతి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పెద్దన్న లాంటి వారని, అలాంటి వ్యక్తిని తాను కలవడంలో రాజకీయం ఏముంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటన పేరుతో తాను దుబారా చేయడం లేదని వెల్లడించారు. ప్రధాని, కేంద్ర మంత్రివర్గం నిర్ణయాలు రాష్ట్రాల అభివృద్ధికి దోహదపడతాయని ఆయన అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కొనసాగించాలని ఆయన వ్యాఖ్యానించారు. మిగతా 2లో...

# వెంకటపాలెంలో శ్రీవారి కళ్యాణోత్సవం

**పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు**

**అమరావతి,మార్చి 15ఆంధ్ర ప్రగతి:** వెంకటపాలెంలో శ్రీవారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీనివాస కళ్యాణోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి సీఎం దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అమరావతి పునర్నిర్మాణం విజయవంతంగా జరగాలంటూ శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నారు. కళ్యాణ వేదిక వద్దకు ముఖ్యమంత్రి చంద్రబాబు సతీసమేతంగా విచ్చేశారు. వేద పండితుల నుంచి ఆశీస్సులు తీసుకున్నారు. ÷ాజధానిలో ప్రతీ ఇంటికి కళ్యాణ ఆహ్వాన పత్రిక అందజేశారు.



# అవిశ్వాసానికి ముందే గుంటూరు మేయర్ రాజీనామా



2లో

# పారిశుద్ధ్య కార్మికులతో లోకేశ్ ముఖాముఖి



**గుంటూరు,,మార్చి 15ఆంధ్ర ప్రగతి:**స్వచ్ఛాంధ్ర మిషన్‌లో భాగంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు ఎమ్.నాగార్జునతో ముఖాముఖి నిర్వహించారు. మంగళగిరి ఏకో పార్కులో పరిశుద్ధ్య కార్మికుడితో కలిసి చెత్తను తొలగించారు. చీపురు పట్టి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు.

మిగతాది 2లో...

# పాక్ సహా 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్...?



**ట్రంప్ మరో సంచలన నిర్ణయం...**

**రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ దూకుడు**

**దేశాలపై సుంకాలు, పలు కఠిన నిర్ణయాలతో దూసుకెళుతున్న అధ్యక్షుడు**

**ట్రంప్ పరిశీలనలో 41 దేశాల పౌరులపై ప్రయాణ ఆంక్షలు విధించే అంశం**

**అమరావతి,మార్చి 15ఆంధ్ర ప్రగతి:** రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. తన, మన అనే బేధాలు లేకుండా దేశాలపై సుంకాలు విధించడం, పలు కఠిన నిర్ణయాలతో దూసుకెళుతున్నారు. ఈ క్రమంలో తాజాగా మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. పాకిస్థాన్, భూటాన్ సహా 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే మిగతాది 2లో...

# ఎమ్మెల్యేలకు అవార్డులు?

**ఏపీ సర్కార్ ఆసక్తికర నిర్ణయం...**

**అమరావతి,మార్చి 15ఆంధ్ర ప్రగతి:** ఏపీలోని కూటమి ప్రభుత్వం ఆసక్తికర నిర్ణయం తీసుకుంది. ప్రజలకు ఎంపీలు, ఎమ్మెల్యేలను మరింత చేరువ చేసేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎవరైతే ప్రజా సమస్యలు తెలుసుకుని వారి కోసం అసెంబ్లీలో, పార్లమెంట్‌లో పోరాటం చేస్తారో వారికి అవార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. పార్టీలకు అతీతంగా ఈ అవార్డుల ప్రదానం ఉంటుందని తెలిపింది.




### శివయ్య సాక్షిగా మహానందిలో

# అక్రమ విక్రయాలు..!

**దేవస్థానం అధికారులకు తెలిసే ఈ తంతు జరుగుతుందా.?**



3లో

## జాతీయ విద్యావిధానం హిందీని

# బలవంతంగా రుద్దలేదు

**(మొదటి పేజీ తరువాయి)**

హిందీ నేర్చుకోవడానికి ఇష్టం లేనివారు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలి, మెయిటీ, నేపాలీ, సంతాలీ, ఉర్దూ లేదా ఇతర భారతీయ భాషలను ఎంచుకోవచ్చు. బహుళ భాషా విధానం విద్యార్థులకు ఎంపిక చేసుకునే స్వేచ్ఛను ఇవ్వడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశ గొప్ప భాషా వైవిధ్యాన్ని పరిరక్షించడానికి రూపొందించారు. రాజకీయ ఎజెండాల కోసం ఈ విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం, నేను వైఖరిని మార్చుకున్నానని చెప్పడం కేవలం అవగాహన లేమిని ప్రతిబింబిస్తుంది. భాషా స్వేచ్ఛ, ప్రతి భారతీయుడికి విద్యా స్వేచ్ఛ అనే సూత్రానికి జనసేన పార్టీ కట్టుబడి ఉంటుంది" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## వెంకటపాలెంలో శ్రీవారి కళ్యాణోత్సవం

**(మొదటి పేజీ తరువాయి)**



రాజధాని గ్రామాల ప్రజలు స్వామివారి కళ్యాణోత్సవానికి భారీగా తరలి వచ్చారు. శ్రీనివాస కళ్యాణానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. శ్రీనివాస కళ్యాణం భక్తులందరూ వీక్షించేలా అతిపెద్ద ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. 600 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేశారు. 5 డ్రోన్, 70 సీసీ కెమెరాలతో నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారు. 2 వేల మంది శ్రీవారి సేవకులతో భక్తులకు సేవలు అందిస్తున్నారు. భక్తులకు శ్రీవారి లడ్డూ ప్రసాదంతో కూడిన కిట్‌ను టీటీడీ అధికారులు అందిస్తున్నారు.

# స్వర్ణాంధ్ర సాధిద్దాం


**(మొదటి పేజీ తరువాయి)**

కొన్ని రకాల జబ్బులకు ఖరీదైన చికిత్స అవసరమవుతోందని తెలిపారు. ఇలాంటివన్నీ దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రజలకు ఉచితంగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు.
స్వర్ణాంధ్ర-2047 పేరుతో స్పష్టమైన విధానం తీసుకువచ్చామని... అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నామని చంద్రబాబు వివరించారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఏపీ అన్ని విధాలా విధ్వంసానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం విపరీతంగా అప్పులు చేసి వెళ్లిందని, ఇప్పుడా అప్పులు తీర్చడంతో పాటు వడ్డీ కూడా కట్టాల్సి వస్తోందని తెలిపారు.

## వివేకా హత్య కేసు దర్యాప్తు వేగం పెంచండి

### గవర్నర్‌ను కలిసి విన్నవించిన సునీత

**అమరావతి,మార్చి 15ఆంధ్ర ప్రగతి:**



ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ను మాజీమంత్రి, దివంగత వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం సాయంత్రం విజయవాడ రాజ్‌భవన్‌కు వెళ్లిన సునీత రెడ్డి తన తండ్రి హత్య కేసుపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. వివేకాను అతి కిరాతంగా హత్య చేశారని, ఈ కేసులో తనకు న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి చేశారు. కేసు దర్యాప్తు వేగవంతం చేసేలా చూడాలని కోరారు. హత్య జరిగిన నాటి నుంచి నేటి వరకూ జరిగిన పరిణామాలను గవర్నర్‌కు వివరించారు. కాగా, ఈరోజు వైఎస్ వివేకా వర్ధంతి సందర్భంగా ముందుగా పులివెందులలో సునీత నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తన తండ్రి హత్య కేసులో సాక్షులంతా ఒక్కొక్కరిగా అనుమానాస్పద స్థితిలో మృతిచెందుతున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. హత్య జరిగి ఆరేళ్లు గడిచిపోయాయని, అయినా కేసు మాత్రం కొలిక్కి రాలేదంటూ సునీత రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత సమయం గడిచినా సీబీఐ కోర్టులో కనీసం ట్రయల్ కూడా ప్రారంభం కాలేదని విమర్శించారు. కేసును సీబీఐ తిరిగి దర్యాప్తు చేపట్టాలని కోరుకుంటున్నట్లు చెప్పారు సునీత. అయితే కేసు దర్యాప్తును అడ్డుకునేందుకు కొన్ని శక్తులు పని చేస్తున్నాయని ఆరోపించారు. వివేకాను చంపిన నిందితుల్లో ఒక్కరు మినహా అందరూ బెయిల్‌పై బయటే తిరుగుతున్నారని, సాక్షులు మాత్రం చనిపోతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షులను వాఙ్మూలం వెనక్కి తీసుకోవాలంటూ నిందితులు హడలెత్తిస్తున్నారని సునీత చెప్పుకొచ్చారు. ఇన్నేళ్లయినా తమ కుటుంబానికి న్యాయం జరగడం లేదని, నిందితులకు కఠిన శిక్ష పడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# అవిశ్వాసానికి ముందే గుంటూరు మేయర్ రాజీనామా

**గుంటూరు,మార్చి 14 (రిపబ్లిక్ న్యూస్):** నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు తన పదవికి రాజీనామా చేశారు. 2021లో వైకాపా నుంచి మనోహర్‌నాయుడు మేయర్‌గా ఎన్నికయ్యారు. ఆయన పదవీ కాలం మరో ఏడాది ఉండగానే పదవికి రాజీనామా చేశారు. గత కొంతకాలంగా నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, మేయర్ మనోహర్ మధ్య వివాదం నెలకొంది. మరో వైపు ఫిబ్రవరిలో జరిగిన గుంటూరు నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో.. ఆరు స్థానాల్లో తెదేపా, జనసేన కార్పొరేటర్లు విజయం సాధించారు. వైకాపా నుంచి కార్పొరేటర్లు కూటమిలో చేరడంతో ఆ పార్టీకి పరాజయం తప్పలేదు. ఈనెల 17న స్టాండింగ్ కమిటీ సమావేశం జరగనుంది. మేయర్ కావటి మనోహర్ నాయుడిపై అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశముంది. ఈ నేపథ్యంలో మరో ఏడాది పదవీ కాలం ఉండగానే మనోహర్ తన పదవికి రాజీనామా చేశారు.

# ముఖ్యమంత్రులకు మోదీ పెద్దన్న

**(మొదటి పేజీ తరువాయి)**కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసమే ప్రధాని నరేంద్ర మోదీని కలిశానని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రధానిని గౌరవించే విజ్ఞత తమదని, కానీ రాజకీయాల విషయానికి వచ్చినప్పుడు తాను కాంగ్రెస్ నేతను, మోదీ బీజేపీ నాయకుడు అని స్పష్టం చేశారు. అవసరమైతే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని ఢిల్లీకి తీసుకువెళతామని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని నాలుగుసార్లు కలిశామని, నిర్మలా సీతారామన్, అమిత్ షాలను కూడా కలిసినట్లు వెల్లడించారు.బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌ను నాశనం చేశారని ఆరోపించారు. చెరువులు, కుంటలు మాయం చేశారన్నారు. నగరంలోని అపార్టుమెంట్లకు తగిన డ్రైనేజీ వ్యవస్థ లేదని ఆయన అన్నారు. చెరువులను, కుంటలను పునరుద్ధరించాలని తాము ప్రయత్నిస్తుంటే అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ పడేలా నగరాన్ని నిర్మించాలని చూస్తే అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు.

# 2029 ఎన్నికలు లక్ష్యంగా పనిచేయాలి

### కడపలో మహానాడులో మహిళలే కీలకం -తణుకు సభలో పార్టీ శ్రేణులకు బాబు సూచన

**భీమవరం,వార్చి 15ఆంధ్ర ప్రగతి:**





ప్రతి కార్యకర్త 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని టీడీపీ అధినేత, ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. తాను ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలతో సమావేశం అవుతున్నానని, అలాగే ప్రతి ఎమ్మెల్యే కూడా వారిని కలవాలని ఆదేశించారు. తణుకు నూలి గ్రౌండ్స్‌లో నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ఉండి మాజీ ఎమ్మెల్యే రామరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..' గడిచిన ఐదేళ్లపాటు నాతో సహా టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఇబ్బందులు పడ్డారు. టీడీపీకి ఒక పటిష్టమైన యంత్రాంగం ఉంది. ఇకపైనా పార్టీ యంత్రాంగం ఎప్పటికప్పుడు మరింత పటిష్టంగా ఉండాలి. ఎన్ని ఒడిదుడుకులు, ఇబ్బందులు వచ్చినా టీడీపీ ఎప్పుడూ అధైర్య పడలేదు. ఎన్ని కష్టాలు ఎదురైనా కార్యకర్తలు ఎప్పుడూ నా వెంటే ఉన్నారు. ఎప్పటికప్పుడు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నన్ను ఆదరిస్తూనే ఉన్నారు. ఎవ్వరికీ దక్కని గౌరవం టీడీపీకి, నాకూ దక్కింది. అది నా పూర్వ జన్మ పుణ్యం.గత ఎన్నికల్లో జనసేనతో పొత్తు పెట్టుకున్నాం. ఆంధ్రప్రదేశ్ బాగుపడుతుందనే బీజేపీతో కలిసి పని చేస్తున్నాం. ఏపీ సర్వనాశనం అయిపోతుందనే కలిసి వెళ్లాలనే నిర్ణయించి ముందుకు వెళ్తున్నాం. ముఖ్యమంత్రిగా ఉండి చాలా కష్టాలు చూస్తున్నా. సీఎం అంటే అనుభవించడం కాదు. ఏపీ సమస్యలు ఎలా పరిష్కరిస్తారని చాలామంది అడిగారు. దానికి ఒకటే మార్గం.. ఒకటి పారిపోవడం లేదా రెండు ౖ÷ట్ చేయటం. నేను ౖ÷ట్నే ఎంచుకున్నా. 9 నెలలుగా ఆర్థిక వ్యవస్థ వెసులుబాటు లేదు. గత ప్రభుత్వం వల్ల వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయి. వ్యవస్థలు సరిగా పనిచేయడం లేదు. సూపర్ సిక్స్‌లో ఇప్పటికే కొన్ని హామీలు అమలు చేశాం. కేంద్రం నుంచి వచ్చే నిధులను అభివృద్ధితోపాటు మిగిలిన వాటిని సంక్షేమానికి వాడుతున్నామని అన్నారు. టీడీపీ పదవులు ఇచ్చేటప్పుడూ రెండు విషయాలను గుర్తు పెట్టుకుంటుంది. అనుభవం పార్టీకి అవసరం, పరిగెత్తే యువ రక్తం కూడా అవసరం. మొన్న ఎన్నికల్లో ప్రజల ఆమోదం తీసుకుని సీట్లు కేటాయించాం. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా అభ్యర్థులను ఎన్నిక చేశాం. కుటుంబ పెద్ద తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే కుటుంబం అంతా నాశనం అవుతుంది. ప్రజల ఆమోదంతోనే ఎవరెవరికి ఏమి చేయాలనేది నిర్ణయిస్తా. ప్రతి క్యాడర్ పార్టీని బలోపేతం చేయడానికి పనిచేయాలి. అలా కాకుండా పార్టీకి ఇబ్బంది కలిగించే ప్రయత్నం చేస్తే ఒకటి రెండుసార్లు చూస్తా. తర్వాత పనిష్మెంట్ గట్టిగా ఉంటుంది. ఎక్కడైనా కార్యకర్తల కాంట్రాక్ట్ బిల్లులు రాజకీయంగా ఆపి ఉంటే చర్య తీసుకునే బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలదేనని అన్నారు. ఈసారి మహానాడు కడపలో పెడుతున్నాం. టీడీపీ పుట్టిన తర్వాత మొదటిసారి కడపలో పెడుతున్నాం. పార్టీని గెలిపించేది, నడిపించేది బలహీన వర్గాలు మాత్రమే. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ముగ్గురూ బలహీనవర్గాలకు చెందిన బీసీ నేతలే. పార్టీని నమ్ముకున్న టీడీపీ కుటుంబ సభ్యులందరినీ పైకి తీసుకురావడానికి ఏం చేయాలనే దానిపై ఆలోచిస్తున్నా. పార్టీ సభ్యులు ఆఫీసుకి వస్తే సొంత బంధువుల మాదిరిగా అల్పాహారం, విందు ఇచ్చి పంపించే పార్టీ ఒక్క టీడీపీయే. నిన్న కన్నా నేడు ఇంకా బాగా పని చేయడానికి నేను సిద్ధంగా ఉన్నా. అలాగే కార్యకర్తలూ సిద్ధంగా ఉండాలి. మీ మైండ్‌లో ఎప్పుడూ 2029 ఎన్నికలను గుర్తుపెట్టుకోవాలి. మహిళలకు త్వరలో 1/3 రిజర్వేషన్స్ అసెంబ్లీ, పార్లమెంటులో వస్తున్నాయి. ఇవాళ మగవారితో సమానంగా ఆడబిడ్డలూ పోటీపడే అవకాశం వచ్చిందని' చెప్పారు.

# టీడీపీ కార్యకర్త దారుణ హత్య

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు




**అమరావతి,మార్చి 15ఆంధ్ర ప్రగతి:**
ఏపీలో హత్య రాజకీయాలతో జనం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయపడుతున్నారు. కర్నూలులో టీడీపీ నేత సంజన్న హత్య జరిగి 24 గంటలు గడవక ముందే మరో టీడీపీ కార్యకర్త దారుణ హత్యకు గురయ్యారు. చిత్తూరు జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. జిల్లాలోని పుంగనూరు మండలం కృష్ణాపురంలో టీడీపీ కార్యకర్త రామకృష్ణను ప్రత్యర్థులు కిరాతకంగా హత్య చేశారు. పాత కక్షలతో మాజీ వాలంటీర్, వైసీపీ కార్యకర్త వెంకటరమణ కొడవలితో రామకృష్ణని నరికాడు. తీవ్రంగా గాయపడిన రామకృష్ణను మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. రామకృష్ణ పరిస్థితి విషమించడంతో తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే అతడు కన్నుమూశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పుంగనూరు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యకు గురైన రామకృష్ణ.. నాలుగైదు రోజుల క్రితం ఓ వీడియోను రిలీజ్ చేశారు. వైసీపీ వ్యక్తుల నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ అందులో తెలిపారు. ఎన్నిసార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా వన్ సైడ్‌గా వ్యవహరిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశాడు టీడీపీ కార్యకర్త. వీడియో రిలీజ్ చేసిన నాలుగు రోజుల్లోనే ఈరోజు రామకృష్ణ దారుణ హత్యకు గురవడం సంచలనం రేపింది. కాగా.. అటు కర్నూలులోనూ టీడీపీ నేత సంజన్న దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. జిల్లాలోని శరీన్‌నగర్‌కు చెందిన సంజన్నను కొందరు వ్యక్తులు కత్తులతో నరికి చంపారు. దుండగుల దాడిలో టీడీపీ నేత తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించగా... అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు తెలిపారు. సంజన్న గతంలో వైసీపీలో పనిచేశారు. కాటసాని రాంభూపాల్ రెడ్డితో విభేధాల కారణంగా టీడీపీలో చేరారు. అయితే శరీన్‌నగర్‌కు చెందిన రామాంజనేయులు (అంజి)తో సంజన్నకు కొంతకాలంగా విభేధాలు ఉన్నాయి. ఈ క్రమంలో నిన్న రాత్రి మెడిటేషన్ సెంటర్‌కు వెళ్లి వస్తుండగా.. అంజి, అతడి అనుచరులు దారి కాసి మరీ సంజన్నపై దాడి చేశారు. కత్తులతో కిరాతంగా నరకడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. ఆస్పత్రికి తరలించేలోపే సంజన్న ప్రాణాలు కోల్పోయాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఎలాంటి గొడవలు జరగకుండా శరీన్‌నగర్‌లో పికెటింగ్ ఏర్పాటు చేశారు.

..............................................................

# పవన్‌కల్యాణ్ మాటలకు చిరంజీవి ఫిదా

### ట్విటర్ వేదికగా పోస్టు

**అమరావతి,మార్చి 15ఆంధ్ర ప్రగతి:**జనసేన పార్టీ ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ ఇచ్చిన పవర్ ఫుల్ స్పీచ్‌పై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. తమ్ముడు పవన్ స్పీచ్ చూసి ఫిదా అయిపోయానని అన్నారు. తమ్ముడి స్పీచ్ గురించి చెబుతూ చాలా ఎమోషల్ అయ్యారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ' ప్రియమైన నా తమ్ముడు పవన్ కల్యాణ్.. జనసేన పార్టీ ఆవిర్భావ సభలో నువ్వు ఇచ్చిన స్పీచ్ చూసి ఫిదా అయిపోయాను. సభలో పాల్గొన్న అశేష జనసంద్రంలానే నా మనసు కూడా ఉప్పొంగిపోయింది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడొచ్చాడన్న నమ్మకం మరింత బలపడింది. ప్రజా సంక్షేమం కోసం ఉద్యమస్ఫూర్తితో నీ జైత్రయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని ఆశీర్వదిస్తున్నాను. జనసైనికులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు' అని పేర్కొన్నారు. గురువారం పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ జరిగింది. ఈ సభలో జనసైనికులు, పవన్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభలో పవన్ కల్యాణ్ ఇచ్చిన స్పీచ్, మాట్లాడిన కొన్ని విషయాలు రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యాయి. స్పీచ్ మొదట్లోనే పవన్ కల్యాణ్ తెలంగాణ గురించి మాట్లాడారు. ఆంధ్ర గడ్డ మీద జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. నా తెలంగాణ కోటిరతనాల వీణ అంటూ కొనియాడారు. ఆయన మాట్లాడుతూ.. ' కరెంట్ షాక్ తగిలి చనిపోబోయిన నాకు పునర్జన్మనిచ్చింది కొండగట్టు ఆంజనేయ స్వామి దీవెనలు, నా అభిమానుల దీవెనలే. జనసేన పార్టీ జన్మస్థలం తెలంగాణ. నాకు గద్దర్ అంటే అభిమానం. నేను దాశరథి సాహిత్యం చదివి ప్రభావితం అయ్యాను. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తా అనే మాటు నిజం చేశాం' అని అన్నారు.

## పాక్ సహా 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్...?

అంశాన్ని ట్రంప్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ 41 దేశాలకు చెందిన పౌరులు యూఎస్ లో అడుగు పెట్టకుండా ప్రయాణ ఆంక్షలు జారీ చేయనున్నారని సమాచారం.
ప్రయాణ ఆంక్షలు విధించాలనుకుంటున్న 41 దేశాలను మూడు గ్రూపులుగా విభజించినట్లు తెలుస్తోంది. మొదటి గ్రూపులో 10 దేశాలు ఉండగా... ఈ దేశాల పౌరులకు వీసాల జారీని పూర్తిగా నిలిపివేయనున్నారట. ఈ గ్రూపులో ఆఫ్ఘనిస్థాన్, ఉత్తరకొరియా, క్యూబా, ఇరాన్, సిరియా తదితర దేశాలు ఉన్నాయి. ఇక రెండో గ్రూపులో ఇరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్ దేశాలు ఉన్నాయి. వీటిపై పాక్షిక ఆంక్షలను అమలు చేయనున్నారని సమాచారం. ఈ దేశాల వారికి పర్యాటక, విద్యార్థి వీసాలతో పాటు ఇతర వలస వీసాలను జారీ చేయకూడదని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే, వీటికి కొన్ని మినహాయింపులు ఉండే అవకాశాలున్నాయి. అలాగే మూడో గ్రూపులో పాకిస్థాన్, భూటాన్, మయన్మార్‌తో సహా మొత్తం 26 దేశాలు ఉన్నట్లు సమాచారం. ఈ దేశాలు 60 రోజుల్లోపు తమ లోపాలను పరిష్కరించడానికి ప్రయత్నాలు చేయకపోతే ఆయా దేశాల పౌరులకు యూఎస్ వీసా జారీని పాక్షికంగా నిలిపివేయడాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.
అయితే, ఈ జాబితాలో మార్పులు ఉండవచ్చని, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ఇంకా దీనిని ఆమోదించాల్సి ఉందని సమాచారం.

## పారిశుద్ధ్య కార్మికులతో లోకేశ్ ముఖాముఖి

కార్మికుడి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఎక్కడ చదువుతున్నారు అని వివరాలు అడిగారు. తమ పిల్లలు ఇద్దరిని ప్రభుత్వం పాఠశాలలో చదివిస్తున్నాను అని తెలిపారు.మంగళగిరి అభివృద్ధికోసం ఏఏ పనులు చేపట్టాలని కార్మికుడిని ప్రశ్నించారు. స్వచ్ఛ మంగళగిరి కోసం ప్రభుత్వం నుంచి ఎలాంటి కార్యక్రమాలు చేయాలని అడిగారు. వీధిలో చేత్త వేయకుండా చెత్త బండ్లులో వాటిని వేస్తే వీధులు పరిశుభ్రంగా ఉంటాయని కార్మికుడు సూచించాడు.

## ఎమ్మెల్యేలకు అవార్డులు?

ఏ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అయినా సరే ప్రజల వద్దకు వెళ్లాలని కోరింది. ఇలా ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజలకు మరింత దగ్గరవుతారని, ప్రజల సమస్యలను అసెంబ్లీ, పార్లమెంట్‌కు వినిపిస్తారని భావిస్తోంది. ఇక ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పితే 'ఉత్తమ లెజిస్లేచర్', అదే పార్లమెంట్లో అయితే 'ఉత్తమ పార్లమెంటేరియన్' తరహాలో అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇందులో భాగంగా సభలో సభ్యుల పనితీరు, వారి ప్రవర్తనను పరిగణలోకి తీసుకుని అవార్డు అందజేయనుందని తెలుస్తోంది. కాగా, విజేతల ఎంపిక కోసం ఓ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, ఆ కమిటీ ఎంపిక చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు అవార్డులు అందిస్తారని సమాచారం.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక


ఆదివారం 16 మార్చి 2025


# శివయ్య సాక్షిగా మహానందిలో అక్రమ విక్రయాలు..!



## దేవస్థానం అధికారులకు తెలిసే ఈ తంతు జరుగుతుందా.?

- దేవాలయంలో అనధికార విక్రయాల పై చర్యలు లేవా.?
- మహానంది లో చోద్యం చూస్తున్న ఈఓ,ఏ ఈ ఓ అధికారులు.
- ఎన్ని ప్రభుత్వాలు మారినా అక్రమ విక్రయాలు నిలుపుదల కావా.?
- అక్రమ విక్రయాలలో అధికారులకు కూడా వాటా ఉందా.?
- మహానందిలో అక్రమ విక్రయాలను తక్షణమే నిలిపివేయాలని ప్రజల డిమాండ్.






**ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 15:**
రాష్ట్రంలోని ప్రముఖ శైవ క్షేత్రాలలో పేరుగాంచిన శైవ క్షేత్రం మహానంది. అంతేకాకుండా నిత్యం వివాదాలలో పేరుగాంచిన క్షేత్రం కూడా మహానందే, అయితే మహానంది దేవస్థానంలో ప్రభుత్వ నిభందనలు మేరకు ఎలాంటి వస్తువులు అయినా టెండర్ దక్కించుకొని వ్యాపారాలు చేయాల్సి ఉంది.దేవాలయ నిభందనలు తుంగలో తొక్కి వినాయక దేవాలయంలో అనుమతులు లేకుండా నరదిష్టి,నరా ఘోష,వాస్తు యంత్రాలు, ఏక ముఖి,ద్వి ముఖి, చతుర్ ముఖి,పంచ ముఖాల రుద్రాక్షలు,నవ రత్న మాలలు,రుద్రాక్షలు కల్గిన మాలలు,టైగర్ స్టోన్ మాలలు,స్పటిక మాలలు,రుద్రాక్ష మాలలు తో పాటు ఆధ్యాత్మిక వస్తువులు అనుమతులు లేకుండా విక్రయాలు కొన్నేళ్లుగా సాగిస్తున్నారు.యంత్రాలు ఒక్కొక్కటి 250 రుద్రాక్షలు 100 నుంచి 1000 వరకు విక్రయిస్తున్నారు.కొన్నేళ్లుగా ఈ తతంగం జరుగుతున్నా అధికారులు ఏమి చేస్తున్నారో అర్థం కానీ పరిస్థితి.దేవాలయంలో ఎందరో అధికారులు ఉన్నా అందరి తో చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని వ్యాపారాలు సాగిస్తున్నా పట్టించుకోకపోవడం విశేషం.మహానంది దేవాలయం అంటేనే నిలువు దోపిడి అని భక్తులు వాపోతున్నారు.చివరికి ఉచిత దర్శనం కూడా లభించడం లేదని భక్తులు వాపోతున్నారు.చెప్పుల స్టాండ్,సెల్ ఫోన్,లగేజీ వద్ద భక్తులను నిలువు దోపిడి చేస్తున్నారు.మరో వైపు భక్తుల మనోభావాలను ఆసరాగా చేసుకొని ఇక్క ఇవన్నీ కొనకపోయినా,దీపాలు,యంత్రాలు తీసుకోక పోతే మీకు అశుభం కలుగుతుందని భక్తులకు చెప్పడంతో భయపడి కొందరు భక్తులు వారు చెప్పినా విధంగానే కొనుగోలు చేస్తున్నారు.నవగ్రహాల వద్ద 9 నవగ్రహాలకు 45 అండగా చిల్లర లేదని 50 తీసుకుంటున్నారు.మరో వైపు నాసిరకం నూనెలు వాడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.తెలిసిన వారికి మాత్రం మంచి నూనె దీపాలు ఇస్తున్నారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నవగ్రహాలకు దీపాలు వెలిగించాలనే నిభందనలు లేవు.మహానందిలో మాత్రమే ఎందుకు పెట్టారని కొందరు కర్నాటక భక్తులు పేర్కొంటున్నారు.ఆ ప్రక్కనే శ్రీ ఆంజనేయస్వామి తాయత్తులు కట్టుకుంటే శుభం కలుగుతుందని,లేకపోతే ఆ స్వామి ఆగ్రహానికి గురవుతారని పూజారులు బయపెడుతున్నారని కొందరు భక్తులు పేర్కొంటున్నారు.ఇక గర్భ గుడిలోకి వెళ్లి పూజలు చేయాలంటే దేవస్థానానికి డబ్బు చెల్లించాలి.ఇక్కడ మరో దోపిడీ వారి భక్తులు, వీరి భక్తులు అంటూ లోపలకు పంపించి దేవస్థానానికి డబ్బు కట్టక పోయినా వారి వద్ద డబ్బు తీసుకొని పూజలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.గతంలో అధికారులకు,పూజరుల మధ్య హారతి పల్లెం సమస్య అంటే పూజారులు ప్రతి నెల అధికారులకు హారతిపల్లెంలో వచ్చే డబ్బులో వాట ఇవ్వకపోవడంతో కొద్ది రోజులు హారతికి మంగళం పాడిన విషయం తెలిసిందే.పూజారులు సైతం హారతి పళ్ళెం పెట్టుకోవటానికి అధికారులకు ఇచ్చే మాములు టెండర్ పాడినట్టు పడుకున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.హారతిలో భక్తులు వేసే డబ్బులు హుండీ లో వేయకూడదా.హారతి పళ్ళెంలో భక్తులు సమర్పించే డబ్బులు కానుకలు పూజారులకేనా.జీతాలు తీసుకుంటూ హారతి పళ్ళెం డబ్బులు పూజరులకే సొంతమా.ఇదే కాదండోయ్ లడ్డూ ప్రసాదం లో అవకతవకలు జరిగి కొందరు సస్పెండ్ కావడం,ప్రసాదం కౌంటర్లో అనధికార వ్యక్తులు విక్రయాలు చేస్తున్నా అధికారులు కళ్ళు ముసుకోవడం విశేషం.మరో విచిత్రం ఏమంటే అక్కడే పని చేసి సస్పెండ్ అయిన అధికారులు కు తిరిగి అక్కడే పోస్టింగ్స్ ఇవ్వడం విశేషం.దేవస్థానం ఆదాయ,వివరాలు గోప్యం.గతంలో అమ్మవారికి సమర్పించే ఖరీదైన పట్టు చీరల స్థానంలో అదే రంగు ఉన్న నాసిరకం పట్టు చీరలు పెట్టీ ఖరీదైన చీరెలు రాష్ట్రంలోని ఒక చీరెలు వ్యాపారికి గుంప గుట్టుగా విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.కొందరు ఇంకొక అడుగు ముందుకు వేసి భక్తుల విరాళాలు నకిలీ పుస్తకాలు పెట్టీ విరాళాలు నొక్కేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి.చివరకు ఒక ఈఓ ను అన్నంలో మందు కలిపి చంపడానికి ప్రయత్నం చేసిన విషయం అప్పట్లో సంచలనం సంఘటనగా జరిగింది. దేవాలయంలో కొందరు ఉద్యోగులు అక్రమ సంబంధాలు వెలుగులోకి రావడం ఒక కుటుంభం ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే.మహానంది దేవాలయంలో జరుగుతున్న దోపిడీని వెలుగులోకి తీసుకొచ్చే సీనియర్ పాత్రికేయుడు( మహానంది) నీ పూజారి బెద రించడం ఎంత వరకు సబబు.సదరు పాత్రికేయుడు పోలీస్ స్టేషన్ లో,దేవస్థానం ఈఓ దృష్టికి,పాత్రికేయ సంగాల దృష్టికి తీసుకొని వెళ్లినట్టు సమాచారం.మహానంది దేవస్థానంలో అడుగడుగునా దోపిడీ అరికట్టే నాథుడే కరువయ్యారు. మహానంది క్షేత్రంలో అనధికార అక్రమ విక్రయాలు బహిరంగంగా జరుగుతున్నప్పటికీ అధికారులకు తెలిసిన కూడా తెలియనట్టుగా వ్యవహరిస్తున్నారా.? అక్రమ విగ్రహాలలో అధికారులకు కూడా ఏమైనా వాటాలు అందుతున్నాయా అనే అనుమానం ప్రజలు మాట్లాడుకుంటున్నారు. అంతేకాకుండా దేవస్థానంలో బహిరంగంగా అక్రమ విక్రయాలు జరుగుతున్న అధికారులు ఎందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని ప్రజల ప్రశ్నిస్తున్నారు. జరుగుతున్న సంఘటనలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు.

# స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి..!


**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్.**

**-ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సహకరించండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 15:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై పరిశుభ్రమైన రాష్ట్ర నిర్మాణానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చారు. శనివారం నంద్యాల పట్టణంలోని చిన్నచెరువు కట్ట వద్ద స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జెండా ఊపి ప్రారంభించారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర జిల్లా ఇంచార్జి స్పెషల్ అధికారి జె నివాస్, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ప్రభుత్వ కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ ప్రతినెల మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయడంతో పాటు ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకొంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు సిఎస్ తెలిపారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో చెత్తాచెదారం తొలగింపు, ప్లాస్టిక్ పేపర్లను తొలగించడం తదితర రకరకాల పరిశుభ్రత పనులు చేపట్టి స్వచ్ఛ ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే చిన్నచెరువు కట్టపై ఉన్న చెత్తాచెదారాలను తొలగించడంతోపాటు వాకింగ్ ట్రాక్ ను మెరుగులు దిద్ది అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వివరించారు. మన పరిసరాల పరిశుభ్రతతో పాటు, మనం పని చేస్తున్న ప్రదేశాలు, మన ఆలోచనలు కూడా పరిశుభ్రంగా ఉండాలని ఆయన సూచించారు. ఎప్పుడైతే అన్ని ప్రదేశాలలో పరిశుభ్రతకు స్థానం కల్పిస్తారో తద్వారా వార్డు, పట్టణం, జిల్లా, రాష్ట్రం పరిశుభ్రంగా ఉంటాయని ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉన్నట్లయితే పరిశుద్ధమైన ఆలోచనలు కూడా పెంపొందించుకోవచ్చన్నారు. ప్రతినెల ఒక కార్యక్రమం చొప్పున ఈ నెలలో “సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం - పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం” అనే థీమ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దాలని ప్రజల్లో విశ్వాసాన్ని నెలకొల్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు, పట్టణాలలో పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరం చేసి ప్రజలందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రభుత్వం చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమంలో ప్రజలందరూ వడివడిగా అడుగులు వేసి రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. అంతకుముందు చెరువుగట్టుపై మొక్కలు నాటే కార్యక్రమంలో సిఎస్ పాల్గొని మొక్కలను నాటి నీళ్ళు పోశారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా 3 వ శనివారం నాడు నెలకొక థీమ్ చొప్పున పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ నెల“సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం - పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం” అనే థీమ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రజలందరి చేత స్వర్ణ ఆంధ్ర %-





% స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.
నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నంద్యాలలో నిర్వహించడం చాలా సంతోషమైన విషయమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి తీసుకున్న ఈ నిర్ణయంతో మన పరిసరాలను మనమే శు భ్రంగా ఉంచుకోవాలని అప్పుడే స్వర్ణాంధ్రను సాధించగలం అన్నారు చంద్రబాబు నాయుడు ముందుచూపు విధానం వారు తీసుకున్నటువంటి నూతన పథకాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాగే మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు నంద్యాలలో ఉన్న అన్ని వార్డులను అభివృద్ధి చేస్తున్నారని అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు.

# సోముల లోకేశ్వర రెడ్డి పై దాడి కేసులో 6 మంది ముద్దాయిల అరెస్ట్.

**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ క్రైమ్ మార్చి 15:**
15వ తేదీ శనివారం ఉదయం 11 గంటల సమయంలో కోవెలకుంట్ల-ఆళ్లగడ్డ రోడ్డు లోని కంపమల్ల మిట్ట వద్ద కోవెలకుంట్ల పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ పి. మల్లికార్జున రెడ్డి ఆరు మంది నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి మూడు ఇనుపరాడ్లను స్వాధీనం చేసుకోవడం అయినది.

1) సూర చిన్న సుబ్బారెడ్డి, వయసు 52 సంవత్సరాలు, తండ్రి పేరు రామలింగారెడ్డి
2)సోముల లక్ష్మీనారాయణ రెడ్డి, వయస్సు 51 సంవత్సరాలు, తండ్రి పేరు బాలి రెడ్డి
3)సూర సురేష్ కుమార్ రెడ్డి, వయసు 40 సంవత్సరాలు, తండ్రి పేరు వెంకట సుబ్బారెడ్డి
4)సూర రవికుమార్ రెడ్డి, వయస్సు 37 సంవత్సరాలు, తండ్రి పేరు వెంకటసుబ్బారెడ్డి
5)షేక్ సుభాన్, వయసు 34 సంవత్సరాలు, తండ్రి పేరు షేక్ హుస్సేన్ భాష
6)రామిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, వయసు 46 సంవత్సరాలు, తండ్రి పేరు పెద్ద సుబ్బారెడ్డి


పైవారందరూ కంపమల్ల గ్రామం, కోయిలకుంట్ల మండలం కు చెందిన వ్యక్తులు.
తేదీ 12.3.2025 తారీఖున రాత్రి సుమారు 9:30- 10-00 గంటల సమయంలో కోవెలకుంట్ల మండలం కంపమల్ల గ్రామంలోని సోముల వెంకటేశ్వర్ రెడ్డి ఇంట్లో అదే గ్రామానికి చెందిన సుర చిన్న




సుబ్బారెడ్డి మరికొందరు ఇనుప రాడ్ల తో అక్రమంగా ప్రవేశించి మొదట వెంకటేశ్వర రెడ్డి తండ్రి వెంకట్రామి రెడ్డి ని కొట్టి గాయపరిచినారు. తర్వాత వెంకటేశ్వర రెడ్డి ఇంట్లో ఉండగా ఇంట్లో రెండు గదుల డోర్లను పగలగొట్టి వెంకటేశ్వర్ రెడ్డి పై దాడి చేయగా వెంకటేశ్వర్ రెడ్డి రక్త గాయాలతో తప్పించుకుని పొలాల్లో పారిపోయాడు. ఇంట్లో సామాన్లను ధ్వంసం చేసి టీవీ సోఫా సెట్టు సామాగ్రి పగలగొట్టినారు. అంతలో వెంకటేశ్వర రెడ్డి అన్న లోకేశ్వర్ రెడ్డి పొలం నుండి ఇంటి దగ్గర రావడం చూసి దాడి చేయుటకు పరిగెత్తగా లోకేశ్వర రెడ్డి మోటార్ సైకిల్ ను వదిలేసి పొలాల్లో పారిపోగా వెంటపడి ఇనుప రాడ్లతో దాడి చేసి తలకు, కాళ్లు, చేతులు మరియు ఒళ్లంతా గాయ పరచినారు. లోకేశ్వర రెడ్డి స్పృహ తప్పి పడిపోగా ఈ లోపు పోలీస్ వారు వచ్చేది చూసి పారిపోయినారని పిర్యాదు. సోముల వెంకటేశ్వర రెడ్డి పిర్యాది మేరకు ఆ రోజు క్రైమ్ నెంబర్ 60/2025 యు/సెక్షన్. 329 (4),333,324(4),118(1),115(2),109(1),351(2),191(2),191(3) బి.ఎన్.ఎస్.ఆర్ /డబ్ల్యూ 190 బి ఎన్ ఎస్ యాక్ట్ కింద నమోదు చేయడ మైనది.
ఈ కేసులో పిర్యాది అన్న సోముల లోకేశ్వర రెడ్డి 2019 %-% 2024 వరకు కంపమల్ల గ్రామం లో వైసీపీ పార్టీ తరపున లీదరు మరియు 2 వా స%శీ%వత్సరం సర్పంచ్ గా కుడా పని చేసినాడు. నిందితుడు సుర చిన్న సుబ్బా రెడ్డి టీడీపీ పార్టీ తరపున లీడరు. గతం లో వీరు ఇరువురు ఒకరి పై ఒకరు కేసులు పెట్టుకున్నారు. అంతే కాకుండా పొలాల వద్ద , కేసి కెనాల్ నీళ్ళు ఉరికి రావడం లేదనే విషయం లో సుర చిన్న సుబ్బా రెడ్డి వర్గం వారిని రెచ్చ గొట్టే విదంగా, హేళనగా మాట్లడినారని విషయంగా ఈ దాడి జరిగింది.
ఈ కేసు దర్యాప్తు కోన సాగుతుంది. అరెస్ట్ అయిన 6 మంది నిందితులను కోర్ట్ లో హాజరు పరచడం జరుగుతుంది.

## పీడిత ప్రజల కోసం ఉదయించిన సూర్యుడు

# సాహెబ్ మాన్యశ్రీ కాన్షీరామ్..!



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 15:
భారతదేశ చరిత్రలో బహుజనులను రాజ్యాధికారానికి దగ్గర చేసిన వారు సాహెబ్ మాన్యశ్రీ కాన్సిరాం ఆయన 1934 వ సంవత్సరంలో మార్చి 15 న అంటే నేడు పంజాబ్ రాష్ట్రం రోపడ్ జిల్లా, కవాస్పూర్ గ్రామంలో జన్మించారు ఆ రోజుల్లో బీఎస్సీ వరకు చదివి రక్షణ శాఖలో డిఆర్డిఓ లో చేరారు. 1965 వ సంవత్సరంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి నాడు సెలవు ప్రకటించాలని ఆందోళన చేపట్టడంలో ఆయన రాజకీయ ఉద్యమ జీవితము ప్రారంభమైంది. డాక్టర్ అంబేద్కర్ రాసిన కుల నిర్మూలన పుస్తకమును అనేక మార్లు చదివి ఆ పుస్తకము స్ఫూర్తితో పీడిత అణగారిన వర్గాల జీవితాలను రాజ్యాధికారం పొందే దిశగా తన కార్యాచరణ ద్వారా ఆయన నాయకత్వంతో ముందుకు జరిపారు. అదే క్రమంలో గౌతమ బుద్ధుడు, మహాత్మా పూలే, సంత్ కబీర్, చత్రపతి సాహుజి మహారాజ్, డాక్టర్ అంబేద్కర్, పెరియార్ రామస్వామి, నారాయణ గురు లాంటి వారిని గురువులుగా భావించారు వారి యొక్క ప్రభావంతోనే 1971 వ సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ ,ఓబీసీ ,మైనార్టీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేశారు. తదనంతరం 1978 వ సంవత్సరంలో బామ్ సేఫ్, అంటే బ్యాక్ వార్డ్ అండ్ మైనారిటీ కమ్యూనిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ స్థాపించి అణగారిన వర్గాలలో చైతన్యాన్ని రగిలించి ఎదిగిన వారు అదేవిధంగా తమ వర్గాల అభ్యున్నతి కోసం తోడ్పడే విధంగా జీవితాంతం కృషి చేశారు. "రాజ్యాధికారమే మాస్టర్ కి"అన్న అంబేద్కర్ మాటలను ఆదర్శంగా తీసుకొని 1984 వ సంవత్సరంలో బహుజన సమాజ్ పార్టీని స్థాపించారు. బహుజన సమాజాన్ని రాజ్యాధికారం వైపు నడిపించడానికి అంబేద్కర్ చెప్పిన విధంగా బోధించు! సమీకరించు!! పోరాడు!!! సిద్ధాంతానికి అనుగుణంగా 1983 వ సంవత్సరం మార్చి 15వ తేదీన దేశ రాజధాని ఢిల్లీ నుండి బయలుదేరి ఏడు రాష్ట్రాల మీదుగా తన అనుచరులతో 100 సైకిళ్లతో 40 రోజులలో 4200 కిలోమీటర్లు ప్రయాణించి బహుజన సమాజాన్ని బహుజన ఉద్యమం వైపు మరల్చిన గొప్ప రాజకీయ తాత్వికుడు కాన్సిరాం. ఆయన అలుపెరుగని పోరాటంలో దేశ రాజకీయాలను శాసించే మినీ భారతదేశమైన ఉత్తరప్రదేశ్లో బహుజనులను కొన్నిసార్లు అధికారాన్ని అప్షగతం చేసుకోవడమే కాక దేశంలోని మిగతా ప్రాంతాలలోనూ గణనీయమైన రాజకీయ శక్తిగా ఎదిగిన బహుజన బాంధవుడు మన్యశ్రీ కాన్షీరామ్. ఆయన కుటుంబంలో వారి తల్లిదండ్రులకు 8 మంది సంతానంలో ఆయనే పెద్దవాడు వారి తండ్రికి వ్యవసాయ భూమి ఉన్నది మరియు ఆయన మేనమామ గారు సాయుధ దళాలలో ఉన్నారు. ఆ సందర్భంలో నేను తమను తాము త్యాగం చేసుకున్న వారి మధ్య పుట్టి పెరిగాను కానీ దేశానికి ఎప్పుడూ ద్రోహం చేయలేదు అన్నాడు. అదేవిధంగా వ్యవస్థ యొక్క దుష్ట శక్తులను ఏకం చేసి మన దేశంలో అసమానత యొక్క స్ఫూర్తిని కూలదోసే వరకు మేము ఆగము అన్నాడు మాన్యశ్రీ కాన్షీరామ్. అయితే బాబాసాహెబ్ డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ రచనలు మరియు జీవితం ద్వారా ఆయన ప్రభావితం అవడం ప్రారంభించాడు అందుకే అంబేద్కర్ రాజకీయ ఆలోచనలతో కాన్సిరాం పరిచయమయ్యాడు. మూడు సంవత్సరాల తర్వాత డిసెంబర్ 6 1981 వ సంవత్సరమును మరొక సంస్థను స్థాపించారు డిఎస్4 దళిత సమాజ్ సంఘ సమితి మరియు ఏప్రిల్ 14 న 1984 వ సంవత్సరంలో బీఎస్పీ పార్టీని ఏర్పాటు చేసి ప్రకటించారు. 1996 సంవత్సరంలో సాహెబ్ మాన్యశ్రీ కాన్సిరాం జి హెూసియార్ పూర్ నియోజకవర్గం నుండి లోకసభకు ఎన్నికయ్యారు.

### పీడిత ప్రజల కోసం బహుజన సమాజం కోసం ఉదయించిన సూర్యుడు మాన్యశ్రీ కాన్షీరామ్.

బహుజన రాజకీయ ఉద్యమ సారధి టిడిపి ప్రజల కోసం బహుజన సమాజం కోసం ఉదయించిన సూర్యుడు, బహుజన రాజ్యాధికారమే ఆయన దృఢమైన సంకల్పం తో ఊరూరా తిరిగి ఆయన నిర్దేశం రాజీలేని పోరు ఆయనది రాజకీయ ఉద్యమాల ఆచార్యుడు, బహుజనుల కోసమే జీవించాడు ఆధునిక అపర రాజకీయ తాత్విక కాల జ్ఞాని బహుజన సమాజాన్ని విశ్లేషించి రాజకీయ ఒరవడిని సృష్టించారు. బహుజనులు విముక్తి ఏకైక మార్గం రాజ్యాధికారం అని తీర్మానించుకున్న సామాజిక శాస్త్రవేత్త. దేశంలో నేటికీ మాన్యశ్రీ కాన్షీరామ్ కార్యాచరణ ప్రాముఖ్యము పెరిగింది. ఉత్తరప్రదేశ్లో బహుజన సమాజ్ పార్టీని కొన్ని దఫాలు అధికారంలోకి వచ్చి జాతీయ పార్టీలకు సవాలుగా నిలబడింది. అయితే కాన్షీరామ్ మరణానంతరం బహుజన రాజ్య స్థాపన కోసం ఎంత చేసినప్పటికీ సరైన రాజకీయ మార్పులు రాకపోవడం బాధాకరం, కానీ 1978 వ సంవత్సరంలో డిసెంబరు ఆరో తారీఖున మొదటి సంస్థను స్థాపించారు బామ్ సేఫ్, 1971 వ సంవత్సరంలో కాన్సిరాం మరియు ఆయన సహచరులు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతులు మరియు మైనార్టీల ఉద్యోగుల సంక్షేమ సంఘాన్ని స్థాపించారు. ఆయన నిత్య అత్యాధునిక ఆలోచనలతో ఒక వినూత్న ఆలోచనపరుడు ఆకర్షణీయమైన గొప్ప ప్రజా వక్త అనేక సంవత్సరాలుగా మానవ హక్కులకు దూరంగా ఉంచబడిన పీడిత జనులను విముక్తి చేయడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితం చివరి వరకు కృషి చేస్తే ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకొని మరణించే వరకు స్వార్థం లేకుండా వివాహం చేసుకోకుండా అందుకోసమే పోరాడిన గొప్ప మానవతా యోధుడు మాన్యశ్రీ కాన్షీరామ్. పీడిత బహుజనులను పాలకులుగా చూడాలనుకున్న అంబేద్కర్ కలలను నిజం చేసిన వారు మాన్యశ్రీ కాన్సిరాం. అయితే 1959 వ సంవత్సరంలో పూణేలోని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిలిటరీ ఎక్స్ప్లోజివ్స్ సంస్థలో పరిశోధన అధికారిగా నియమితులయ్యారు ఒక రామదాసి చమార్ కులంలో పుట్టి సైంటిస్ట్ గా ఎదిగి తన లక్ష్యాన్ని నిర్దేశించుకున్న అసమాన వ్యక్తి కాన్సిరాం. డాక్టర్ అంబేద్కర్ గురించి తీవ్రంగా ఆలోచించడం ప్రారంభించడం వల్ల అంబేద్కర్ సామాజిక, రాజకీయ జీవితాన్ని లోతుగా అధ్యయనం చేయడంతో పాటు కుల నిర్మూలన పుస్తకము అనేకసార్లు కాన్సిరాం చదవడం వల్ల ఆయనను తీవ్రంగా ప్రభావితం చేసింది. కుల ప్రాతిపాదికన అస్తవ్యస్తంగా ఉన్న సమాజాన్ని మార్చడానికి నిజాయితీతో కూడిన సమరశీల శక్తిగా ఎదగడానికి బ్రహ్మచర్యం పాటించాలని కఠినమైన కఠోర నిర్ణయం తీసుకున్నారు. ఇంకోవైపు తన తల్లిదండ్రులు మాన్యశ్రీ కాన్సిరాం గారికి పెళ్లి చేయాలని కుటుంబం నిర్ణయిస్తే బహుజన సమాజమే తన కుటుంబమని అంబేద్కర్ చేపట్టిన మహెూన్నత సామాజిక ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం తన జీవిత లక్ష్యమని, తాను చనిపోయినట్లు తన కుటుంబ సభ్యులందరూ భావించాలని 1965 వ సంవత్సరములో తల్లిదండ్రులకు ఉత్తరం రాశారు. దళితుల విముక్తి లక్ష్యంగా ఒక భుజాన సంచితో, పాత సైకిల్ తో కాళ్లకు చెప్పులు లేకుండా ఊరూరా వాడవాడ తిరిగి కరపత్రాలు పంచుతూ, ఆకలి దాహం మరిచిపోయి అనేక ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు ఆ క్రమంలోనే చదువుకున్నటువంటి విద్యార్థులను, ఉద్యోగులను ఒకచోట పోగుచేసి సమావేశాలు ఏర్పాటు చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని వారితో పంచుకునేవారు కాన్షీరామ్ ఆలోచన విధానం నచ్చిన ఉద్యోగులు ఆయన వెంట నడవడానికి సిద్ధపడ్డారు. దోపిడీకి గురవుతున్న తమ జాతి ప్రజల రుణం తీర్చుకోవడమే ధ్యేయంగా ఏర్పడింది " పే బ్యాక్ టు సొసైటీ "అనే నినాదంతో సమాజానికి విద్యావంతులైన ఉద్యోగులు తమ మేధస్సును, డబ్బును, ప్రతిభను, సమయాన్ని అందించాలని కాన్సిరాం కోరారు. ఆయన కోరిక మేరకు అనేకమంది ఉద్యోగులు సమాజ హితం అభివృద్ధికి కృషి చేశారు. 1984వ సంవత్సరము నుండి జరిగిన ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ తన అభ్యర్థులను నిలబెడుతూ జాతీయ పార్టీలకు గట్టి పోటీని ఇస్తూ ముందుకు సాగింది. అదేవిధంగా 1989వ సంవత్సరంలో బహుజన్ సమాజ్ పార్టీ ఉత్తరప్రదేశ్లో రెండు లోకసభ స్థానాలు, 13 అసెంబ్లీ స్థానాలు కైవాసం చేసుకుంది. 1993 వ సంవత్సరంలో జరిగిన ఉత్తర్ ప్రదేశ్ ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ, ఎస్పీ (సమాజ్ పార్టీ) సంకీర్ణ కూటమి విజయం సాధించి మూలయం సింగ్ ముఖ్యమంత్రిగా ఆయన ప్రభుత్వంలో బహుజన్ సమాజ్ పార్టీ సభ్యులు మంత్రులుగా ఉండడం దేశ ప్రజలను ఆనాడు ఆశ్చర్యంలోకి నెట్టడంమే కాక బ్రాహ్మనీయ శక్తులకు కంటిమీద కునుకు లేకుండా చేసింది. బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ పార్టీగా తీర్చిదిద్దడంలో మాన్యశ్రీ కాన్షిరాం నిరంతరం శ్రమించి విజయం సాధించారు. మరోవైపు ఇతర రాజకీయ పార్టీల మద్దతుతో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కి మాయావతిని ముఖ్యమంత్రిని చేశారు. దేశంలోని అతిపెద్ద రాష్ట్రానికి మాయావతిని ముఖ్యమంత్రి చేయడం మామూలు విషయం కాదు అది మన్యశ్రీ కాన్సిరాం గారికే సాధ్యమైంది. నాలుగు సార్లు మాయావతి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. చివరికి రక్తపోటు, మధుమేహం మరియు బ్రెయిన్ స్ట్రోక్ వంటి వరుస సమస్యలు తర్వాత దేశం 2006వ సంవత్సరం అక్టోబర్ 9న మాన్యశ్రీ కాన్సీరామ్ ను కోల్పోయింది. ఆయన మరణంతో స్వాతంత్ర్య అనంతరం గొప్ప రాజకీయ తాత్విక జ్ఞానిని కోల్పోయింది. ఆయన బాటలో బహుజనులు నడుస్తారని ఆశిద్దాం.

## స్వచ్ఛతలో నంద్యాలని అగ్రస్థానంలో నిలుపుదాం..!

**-అందరం కలసి కట్టుగా పరిశుభ్ర నంద్యాలగా మారుద్దాం. -రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్**





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 15:
నంద్యాలనీ పరిశుభ్ర నంద్యాల పట్టణంగా తీర్చిదిద్దుదామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నెలలో మూడవ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందని అందులో భాగంగా శనివారం నంద్యాల పట్టణంలోనీ నందమూరి నగర్ పోయే దారిలో ఉన్న తొయ్యిబా ఈద్గాలో స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్ , జిల్లా కలెక్టర్ జి.రాజకుమార్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు . ముందుగా స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేశారు. పట్టణంలో స్వర్ణాంధ్ర ..స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలో తొయ్యిబా ఈద్గాలో చెట్లు నాటడం జరిగింది . నంద్యాల పట్టణంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చెత్త నుంచి సంపద సృష్టించి, స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవడానికి ప్రజలంతా సహకరించాలని కోరారు. నంద్యాలను అత్యంత పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దాలని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలో ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వంటి వాటిని పడేయ వద్దని ,మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం అమలు చేస్తోందని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో నంద్యాల పట్టణాన్ని అత్యంత సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. నంద్యాల ప్రశాంతతకు మారుపేరు అన్నారు. అలాగే పరిశుభ్రతకు కేరాఫ్ ఆంధ్రప్రదేశ్ గా మార్చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నంద్యాల పట్టణం లో చెత్తాచెదారం పరిశుభ్రత విషయంలో అధికారులు అత్యంత కఠినంగా వ్యవహరించి క్లీన్ నంద్యాల క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ గా నిలపాలని కోరారు. ఈ కార్ర్యమంలో నంద్యాల పట్టణ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ ,వైద్య ఆరోగ్యశాఖ, సచివాలయ సిబ్బంది, స్థానిక టిడిపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సంజన్న ను చంపిన నిందితులను తక్షణమే రిమాండ్ చేయాలి

**-బిఎస్ఎస్ నాయకులు చిలకలడోన దేవపుత్ర.**



ఆంధ్ర ప్రగతి మంత్రాలయం మార్చి 15:
మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామంలో తన స్వగృహం నందు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా బిఎస్ఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవపుత్ర మాట్లాడుతూ కర్నూల్ నగరం షరీఫ్ నగర్ కు చెందిన టిడిపి నేత మాదిగ సంజన్న అత్యంత కిరాతకంగా, పాషవికంగా, ఆటవికంగా చంపిన ముద్దాయిలను, నిందితులను తక్షణమే రిమాండ్ చేసి శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ ,శిక్ష విషయంలో నిర్లక్ష్యం వహిస్తే జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా మాదిగ సంజన్న కుమారుడు చెప్పిన వాంగ్మూలం ప్రకారం పెత్తందారుల కులాలైన సుదర్శన్ రెడ్డి ,శివారెడ్డి నీ అదుపులోకి తీసుకొని రౌడీషీటర్ అంజి కు ఉరిశిక్ష విధించి భాదిత కుటుంబానికి న్యాయం చేసి, కర్నూల్ నగరంలో ఇలాంటి హత్యలు, మారానహెూమాలు జరగకుండా కర్నూల్ జిల్లా ఎస్పీ పటిష్ట బంధ చేయాలని మాట్లాడారు.

## సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అవగాహన సదస్సు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 15:సమగ్ర శిక్ష ఏపీసి ఆధ్వర్యంలో శనివారం నందమూరి నగర్ లోని కేజీబీవీ నంద్యాల మైనారిటీ స్కూల్లో అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా పరిధిలో ఉన్నటువంటి 27 కేజీబీవి స్కూల్స్ ప్రిన్సిపాల్స్, ఏఎన్ఎమ్స్, పి ఈ టి లు "వన్ ట్రయినింగ్ ప్రోగ్రాం ఆన్ మెంటల్ హెల్త్ ఛాలెంజస్ ఏమంగ్ అడోసాలసెన్ట్ గర్ల్స్ ఇన్ కేజీబీవీ" కార్యక్రమాని కి హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్స్ కేజీబీవి స్కూల్స్ లో చదువుతున్న విద్యార్థులు ఎదురుకుంటున్న ఛాలెంజస్ పైన వారికి అవగాహన కలిగించడం జరిగింది, మానసిక ఆరోగ్యన్ని పెంపోందిచడనికి మరియు పరీక్షల సమయం లో విద్యార్థుల ను ఏవిధముగా ఒత్తిడి ని ఆదిగమించాలో తగిన సూచనలు చేయడం జరిగింది.అంతే కాకుండా మానసికం గా ఒత్తిడి, మరియు ఆందోళన చెందుతున్నా విద్యార్థులను ఏ విధంగా గా గుర్తుంచాలో తెలియజేసి ఆ సమస్య లను ఏవిధం గా పరిష్కరించాలో, అనే విషయాల పట్ల అవగాహనా కలిగించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ప్రేమంతకుమార్ మరియు జీసీడిఓ నాగ సువర్చాలా స్థానిక కేజీబీవీ ప్రిన్సిపాల్ పాల్గొనడం జరిగింది.

## పరిసరాల పరిశుభ్రతే... అసలైన ఆరోగ్యం.!







**- ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి.!**

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 15:
మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శనివారం నంద్యాల మండలం ఎన్ కొత్తపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛంద్రా కార్యక్రమాన్ని తులసి రెడ్డి ప్రారంభించారు. గ్రామాలు, పట్టన్ ప్రాంతాల్లో పరిశుభ్రత పై అవగాన కల్పించడం రాష్ట్ర ప్రతి నెల మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. స్వచ్ఛంద్ర స్వచ్ఛ దివస్ సందర్భంగా గ్రామంలో వైద్య, శానిటేషన్, అంగన్ వాడిలతో కలిసి గ్రామంలో ర్యాలి నిర్వహించారు. ఈసందర్భంగా ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి మాట్లాడుతూ... గత వైసిపి ప్రభుత్వంలో పట్టణాల్లో గ్రామాల్లో పారిశుధ్యం గురించి ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. గ్రామాల్లో పారిశుధ్య లోపంతో ప్రజలు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నార లోకేష్ స్వచ్ఛంద్రా కార్యక్రమం నిర్వహిస్తున్నారని తులసి రెడ్డి తెలిపారు. పరిశుభ్రత అన్నది అసలైన ఆరోగ్య రహస్యం, మన శరీర ఆరోగ్యం బాగుండాలంటే,, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తులసి రెడ్డి ప్రజలను కోరారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం గ్రామాల్లో పారిశుధ్యం, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని ఆయన చెప్పారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీల అభివృద్ధికి నిధులు కేటాయించిందని తులసీ రెడ్డి గుర్తు చేశారు. కూటమి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలకు స్వర్ణయుగం రాబోతుందని ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎంతో ప్రత్యేకత ఉన్న ఎన్. కొత్తపల్లె గ్రామ పంచాయితిని రాష్ట్రంలో ఉత్తమ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దుతామని తులసి రెడ్డి స్పష్టం చేశారు.

# తాగునీటి సమస్యలకు ప్రత్యామ్నాయం సిద్ధం చేసుకోవాలి

## : మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి  తాగునీటి ఎద్దడి లేకుండా నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారన్న మంత్రి

### జలజీవన్ మిషన్ పథకం అమలులో గత ప్రభుత్వం అలసత్వం - నీటి ఎద్దడిపై అధికారులు త్వరితగతిన స్పందించండి

### రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిలు









**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 15** :వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్ఠమైన నివారణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో వేసవి తీవ్రత దృష్ట్యా రూరల్, అర్బన్ ప్రాంతాల్లో సరఫరా చేయాల్సిన త్రాగునీటి సరఫరాపై ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితరెడ్డి, నందికొట్కూరు శాసనసభ్యులు జయసూర్య, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డిఆర్ఓ రామునాయక్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి ఎద్దడిని నివారించడానికి, నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడటానికి ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు పటిష్ట ప్రణాళిక రూపొందించుకొని తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వేసవి కారణంగా ప్రస్తుతం భూగర్భ జలాలు వేగంగా తగ్గిపోతున్న క్రమంలో వచ్చే వర్షాకాలం సీజన్ వరకు ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. తాగునీటి ఎద్దడిపై స్థానికంగా గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యేలకు దృష్టికి తీసుకు రావడం జరిగిందన్నారు.

**తాగునీటి సమస్యలకు ప్రత్యామ్నాయం సిద్ధం చేసుకోవాలి**

రేపు రాబోయే కాలంలో నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఎక్కడ తాగునీటి సమస్య లేకుండా అధికారులు చూడాలన్నారు. వేసవిలో ఒక్కోసారి సడన్ గా భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు పనిచేయకపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని, అందుకు ముందుగానే ప్రత్యామ్నయం చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుదన్నారు. అలా ముందస్తుగా ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తే ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఒక రెండు రోజుల్లో పరిష్కరించవచ్చున్నారు. నీటి ఎద్దడి వంటి సమస్యలు తలెత్తినప్పుడు ఉద్యోగుల అశ్రద్ధ అలసత్వం వహిస్తే, ప్రజలు ఇబ్బంది పడితే అంతిమంగా అది ప్రభుత్వంపై వ్యతిరేకతకు కారణం అవుతుందన్నారు.

**తాగునీటి ఎద్దడి లేకుండా నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి భరోసా**

తాగునీటికి సంబంధించి ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, నిధుల విషయం ఆలోచించవద్దని ఈ విషయంలో ముఖ్యమంత్రి సైతం భరోసా ఇచ్చారన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలపై కలెక్టర్, శాసనసభ్యులు దృష్టికి తీసుకువస్తే తగిన నిధులు కేటాయించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.


**జలజీవన్ మిషన్ పథకం అమలులో గత ప్రభుత్వం అలసత్వం**

గత ప్రభుత్వం జల జీవన్ మిషన్ పథకంలో చూపిన అశ్రద్ధ వల్ల నేడు చాలా గ్రామాల్లో వాటర్ ట్యాంకులు కడితే పైప్ లైన్లు లేని పరిస్థితి.. పైప్ లైన్లు నిర్మించిన చోట వాటర్ ట్యాంకులు కట్టని పరిస్థితి.. కొన్ని చోట్ల అయితే కనీసం నీటి వనరులు కూడా లేకుండా నిర్మాణాలు చేపట్టిన పరిస్థితి నెలకొందన్నారు.

**నీటి ఎద్దడి పై అధికారులు త్వరితగతిన స్పందించాలి**

ఏ ప్రభుత్వ అధికారంలో ఉన్న ప్రభుత్వ నిధులు వృధా కాకూడదన్నారు. గ్రామాలలో స్థానికంగా ఉన్న క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎమ్మెల్యేలు నివేదిక అందిస్తే అందుకు అనుగుణంగా అవసరమైన చోట్ల నిధులు కేటాయించి ఆయా సమస్యలను పరిష్కరిద్దామన్నారు. జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ నీటి ఎద్దడి ఉందని మీడియాలో రావడం కంటే ముందే అధికారులు స్పందించాలన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను క్షేత్రస్థాయి అధికారులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ దృష్టికి తీసుకువస్తే తక్షణమే స్పందించి ఆయా సమస్యలను పరిష్కరిద్దామన్నారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ 489 గ్రామపంచాయతీలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని చక్కటి ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ప్రతి రిజర్వాయర్లో నిల్వలో ఉన్న నీటి లభ్యతను బట్టి పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ అధికారులతో ప్రణాళిక సిద్ధం చేసుకొని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపుకోవాలన్నారు. 2.5 లక్షల ఎకరాలకు రైతులకు సాగునీటిని అందించే క్రమంలో నీటి కొరత లేకుండా వారబంధి పద్ధతిలో నీతిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల్లో దాదాపు 25 అడుగుల లోతులో భూగర్భ జలాలు ఇంకిపోయాయని నీటి వనరులను అన్వేషించి తాత్కాలిక నీటి సరఫరాపై ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి నంద్యాల జిల్లాకు రావలసిన జిల్లా పరిషత్ నిధులను కోటి రూపాయల నిధులను మంజూరు చేస్తే అత్యవసర గ్రామాల్లో నీటి సరఫరాకు వినియోగించే అవకాశం ఉంటుందన్నారు.

జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా తీవ్రమైన నీటి ఎద్దడి ఉంటే అందుకు తగ్గ ప్రతిపాదనలు సంబంధిత ఇంజనీర్ల నుండి ప్రతిపాదనలు వచ్చినట్లయితే జిల్లా పరిషత్ నిధుల నుంచి నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ డోన్ ప్రాంతంలో అధిక శాతం వర్షాధార మీద ఆధారపడి ఉంటుందని....వీటిని దృష్టిలో ఉంచుకొని ప్యాపిలి మండలంలో బోర్ వెల్స్ కూడా వేయడం జరిగిందన్నారు. వేసవి దృష్ట్యా ఏ మండలాల్లో కూడా త్రాగు నీటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఎన్హెచ్ 340బి రహదారి వేయడం వల్ల పైప్ లైన్ కూడా డ్యామేజ్ అయ్యిందని వెంటనే వాటిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.








పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ సుగాలిమెట్ట మోడల్ స్కూల్ లో త్రాగునీటి సమస్య చాలా ఇబ్బందిగా ఉందని వాటిని పరిష్కరించాలన్నారు. తోగరుచేడులో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు పడిపోయే స్థితిలో ఉందని దానిని పునరుద్ధరించాలని కోరారు. అదే విధంగా తమ్మరాజుపల్లె, నెరవాడ, ఉండుట్ల, ఎల్.కె. తాండా గ్రామాల్లో త్రాగు నీటి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. పాణ్యం మండలం ఉర్దూ పాఠశాలలో నీటి సమస్య ఉందని, అదే విధంగా గడివేముల మండలంలో పెసరవాయి, చింతనూరు నీటి లభ్యత ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా బూజునూరు గ్రామంలో పైప్ లైన్ డ్యామేజ్ అయ్యిందని వెంటనే వాటిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నందికొట్కూరు శాసనసభ్యులు జయసూర్య మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ట్యాంకుల్లో వంద శాతం నీరు నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత నందికొట్కూరు మున్సిపాలిటీకి సుమారుగా 30 లక్షల రూపాయలకు త్రాగు నీటి కోసం ఇవ్వడం జరిగిందన్నారు. ఎర్రగూడూరు మండల పరిధిలో త్రాగునీరు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

**-భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 15: భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ  పార్టీ రాష్ట్ర మహాసభలు సత్యసాయి జిల్లా కదిరి లో జరిగుతున్నాయి ఈ మహాసభలకు అధిక సంఖ్య లో పాల్గొని జయప్రదం చెయ్యాలని జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ పిలుపునిచ్చారు నందికొట్కూరు పట్టణంలోని జగనన్న కాలనిలో రాష్ట్ర మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు అనంతరం జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రం లో అధికారంలో వున్నా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడం లో విఫలమై య్యారని వారు ఆరోపించారు మహిళలకు ఉచిత బస్ పథకానికి బస్ పంచర్ అయి నడవడం లేదని వారు ఏద్దేవా చేశారు తల్లికి వందనం పథకం తల్లడిల్లిపోతుంది ఆడబిడ్డ నిధికి ఆటంకాలు ఎక్కువై య్యాయని అందువలన పథకాలు అమలు పరచడం లో కూటమి ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను వంచిస్తున్నారు తప్ప ఏ ఒక పథకం అయినా సక్రమంగా అమలు చేశారా అని కూటమి ప్రభుత్వాని సూటిగా ప్రశ్నించారు పథకాలను అమలు పరచ్చకపోవడం వలన కూటమి ప్రభుత్వం పట్ల అప్పుడే వ్యతిరేకత మొదలైనధన్నారు జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున కార్యకర్తలు హాజరై ఈ మహాసభలను జయప్రదం చెయ్యాలని వారు కోరారు.

## ఘనంగ కాన్షిరామ్ 91వ జయంతి వేడుకలు.




ఆంధ్ర ప్రగతి కర్నూలు మార్చి 15: కర్నూలులోని స్థానిక బి క్యాంపు నందలి యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక కార్యాలయంలో శనివారం నాడు మాన్యశ్రీ కాన్షీరామ్ 91 వ జయంతి వేడుక కార్యక్రమాన్నినిర్వహించడం జరిగింది. మహిళా ఐక్య వేదిక  వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మరియు రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి లు కలిసి మాన్యశ్రీ కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని ఆ దిశగా బహుజనులు అందరూ  ఐక్యమై పోరాడాలని కాన్షీరామ్ సూచించారని ఆమె అన్నారు. మాన్యశ్రీ కాన్షీరామ్ మహిళల  పక్షపాతి అని, ఒక మహిళను ముఖ్యమంత్రిని చేసిన ఘనత  కాన్షీరామ్ కే దక్కిందని ఆమె తెలిపారు. నీతికి నిజాయితీకి ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనమే కాక అంబేద్కర్ ఆశయాలకు వారసులు కాన్షీరామ్ అని ఈ సందర్భంగా ఆమె అన్నారు. తన జీవిత కాలం అంబేద్కర్ ఆశయ సాధనకు, సామాజిక మార్పుకోసం నిరంతరం శ్రమించి, జ్యోతిబాపూలే అంబేద్కర్, పెరియార్,సాహు మహారాజ్, నారాయణగురు సామాజిక ఉద్యమకారుల జీవితాలను అధ్యయనం చేసి  వారి ఆలోచనా విధానాన్ని కొనసాగించిన మహోన్నత వ్యక్తి  మాన్యశ్రీ కాన్షీరామ్ అని ఆమె తెలిపారు.

## ప్రజలు ప్లాస్టిక్ వాడకం తగ్గించుకోవాలి.

**-పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం.**





**ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 15:** ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించుకోవాలని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గాజులపల్లె స్పెషల్ ఆఫీసర్ పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, వాడడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలన్నారు.ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక సమస్యలు వస్తాయని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించారు.ప్లాస్టిక్ కవర్లను అమ్మినా, వాడినా.. జరిమానా విధించడంతోపాటు పంచాయతీరాజ్ శాఖ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్లలోని, షాపుల్లోని చెత్తను ఎక్కడ పడితే అక్కడ వెయ్యవద్దన్నారు. ప్రతి ఒక్కరు డస్ట్ బిన్లను షాపుల యందు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పంచాయతీ వారు కేటాయించిన వాహనం వచ్చినప్పుడు ఇళ్లలోని చెత్తను ఆ వాహనంలోనే వెయ్యాలన్నారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యకరంగా ఉంటామని తెలిపారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో 1వ సచివాలయం వద్ద ప్రతిజ్ఞ నిర్వహించి,విద్యార్థులతో పరిసర శుభ్రత పై అవగాహన, ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాజులపల్లి గ్రామ పరిధిలోని నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారిపై , చెత్తాచెదారాన్ని తొలగించి రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్లు లింగమయ్య, మల్లికార్జున, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, శ్రీశైలం మాజీ దేవస్థానం ధర్మకర్త రవి స్వామి, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి.



ఆంధ్ర ప్రగతి ప్యాపిలి మార్చి 15: గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం,ప్యాపిలి మండల అధ్యక్షులు బి.రామాంజనేయులు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసులు డిమాండు చేశారు. ఈ మేరకు ప్యాపిలి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు శనివారం జరిగిన గ్రామసభలో ఎంపీడీవో శ్రీనివాసులు గారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనూ,రాష్ట్రంలోనూ పాలకులు జెండాలు మారుతున్నాయని కానీ పంచాయతీ కార్మికుల బ్రతుకులలో మాత్రం ఎటువంటి మార్పులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని,గుర్తింపు కార్డులు ఇవ్వాలని,పిఎఫ్,ఈఎస్ఐ,ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని,టెండర్ల విషయంలో హైకోర్టు తీర్పులు అమలుతో పాటు కార్మికులు పోరాడి సాధించుకున్న 551,132,142,680 జీఓలు అమలు చేయాలని,పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని,అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని సుమారు 13,500 గ్రామ పంచాయతీలలో మూడు కోట్ల మంది ప్రజలకు 28,000 మంది కార్మికులు సేవలు అందిస్తున్నారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు అవుతున్నదని అప్పటి నుండి ఇప్పటి వరకు తమ ప్రాణాలను పణంగా పెట్టి సమాజంలో ఇతరులు ఎవరూ చేయలేని పనులు వారు చేస్తున్నారన్నారు. ప్రజారోగ్యం,పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ప్రజల ప్రాణాలు కాపాడుతున్నారని అటువంటి కార్మికుల బాగోగుల గురించి మాత్రం ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఎన్నికల ముందు మాయ మాటలు తప్ప ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు.చాలీచాలని జీతాలతో ఆకలి బాధలను భరిస్తూ నిత్య దరిద్రంలో బతుకుతున్నారన్నారు.స్వచ్ఛభారత్,స్వచ్ఛాంధ్ర వంటి ఆకర్షణీయ నినాదాలతో హొరెత్తిస్తూ పత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రచారానికి మాత్రం వందల,వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మంచి నీళ్లలా పాలకులు ఖర్చు చేస్తున్నారని అదే డబ్బు కార్మికుల సంక్షేమానికి ఖర్చు పెడితే వారి జీవితాలలో కూడా వెలుగులు చూడలేమా అని వారు ప్రశ్నించారు. నిత్యావసర సరుకుల ధరలు,కరెంట్ చార్జీలు, పెట్రోలు, డీజల్,వంట గ్యాస్ ధరలు విద్యా-వైద్య ఖర్చులు ఇంటి కిరాయిలు దిన దినానికి అనేక రెట్లు పెరుగుతున్నాయని అయితే వాటికి అనుగుణంగా జీతాలు మాత్రం పెరగకపోగా వచ్చే అరకొర జీతాలు కూడా సక్రమంగా రాకపోవడంతో కిరాణా షాపుల్లో సకాలంలో అప్పులు తీర్చ లేక అవమానాలకు గురికావాల్సి వస్తున్నదన్నారు.నిరంతరం కంపులో పనిచేస్తూ విష వాయువులు పీల్చుకుని నిత్యం రోగాల బారిన పడుతూ తమ బిడ్డలకు మూడు పూటలా కడుపునిండా తిండికూడా పెట్టుకోలేని దుస్థితి లో పంచాయతీ కార్మికుల జీవితాలు కునారిల్లుతున్నాయన్నారు.

కావున సమస్యల పరిష్కారం కొరకు జరిగే పోరాటాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఈనెల 17న జరిగే చలో విజయవాడ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెట్టికల్,రంగస్వామి, బ్రహ్మయ్య,మహేంద్రనాయుడు,నాగరాజు ,వెంకటరెడ్డి, ఆదిలక్ష్మి, లక్ష్మీదేవి, ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# డబ్ల్యూపీఎల్ ముంబై దే



**రెండో టైటిల్‌తో రికార్డు**
**ప్రైజ్‌మనీముంబైకి రూ. 6 కోట్లు**
**ఢిల్లీకి రూ. 3 కోట్లు**
**బౌలర్ల విజృంభణ**
**హర్మన్ కెప్టెన్ ఇన్నింగ్స్**
**ఫైనల్లో ఢిల్లీకి మళ్లీ నిరాశే**

**లో స్కోరింగ్ థ్రిల్లర్‌తో డబ్ల్యూపీఎల్‌కు అదిరే ముగింపు.. బ్యాటింగ్ పవర్‌హౌసగా పేరున్న ముంబై ఇండియన్స్ చేసిందే 149 పరుగులు.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ మినహా అంతా విఫలమయ్యారు. కానీ తమ బ్యాటర్లు రాణించలేని చోట బౌలర్లు విజృంభించారు. ఆరంభం నుంచే టపాటపా వికెట్లు పడగొడుతూ ఢిల్లీ క్యాపిటల్స్‌ను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టారు. చివర్లో మరిజానె కాప్ ఢిల్లీ విజయంపై ఆశలు రేపినా.. సివర్ బ్రంట్ దెబ్బ తీయడం మలుపు తిప్పింది. దీంతో రెండోసారి ముంబై టైటిల్‌తో మురిసిపోగా.. అటు సువర్ణావకాశాన్ని చేజార్చుకున్న ఢిల్లీకి వరుసగా మూడోసారి ఫైనల్ ఫోబియా వదల్లేదు.**

ముంబై: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ముంబై ఇండియన్స్ చరిత్ర సృష్టించింది. జరిగిన మూడు సీజన్లలో ఏకంగా రెండో టైటిల్‌తో అదరగొట్టింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 66) ఒంటరి పోరాటానికి బౌలర్ల నుంచి గట్టి మద్దతు లభించింది. దీంతో శనివారం జరిగిన ఫైనల్లో ఢిల్లీ జట్టు స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక 8 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ప్రతీ సీజన్‌లోనూ ఢిల్లీ టేబుల్ టాపర్‌గా నిలిచి నేరుగా ఫైనల్‌కు వెళ్లినా.. అన్నిసార్లూ రన్నర్‌పగానే నిలవడం గమనార్హం. ముందుగా ముంబై 20 ఓవర్లలో 7 వికెట్లకు 149 పరుగులు చేసింది. హర్మన్‌ప్రీత్ (66), సివర్ బ్రంట్ (30) మాత్రమే రాణించారు. కాప్, జొనాసెన్, శ్రీచరణిలకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్లకు 141 పరుగులు చేసి ఓడింది. కాప్ (40), జెమీమా (30), నికీ ప్రసాద్ (25 నాటౌట్) పోరాటం సరిపోలేదు. సివర్‌కు 3, అమేలియా కెర్‌కు 2 వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా హర్మన్‌ప్రీత్ నిలిచింది.

**ఒత్తిడికి చిత్తు:** 150 పరుగుల స్వల్ప ఛేదనలో ఢిల్లీ ఘోరంగా తడబడింది. బ్యాటింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై కాస్త కుదురుకుంటే చాలనే ఆలోచన లేకుండా పేలవ షాట్లతో వికెట్లను సమర్పించుకుంది. కాప్, జెమీమా పోరాటం ఏమాత్రం సరిపోలేదు. పవర్‌ప్లేలో ముంబైకన్నా మెరుగ్గానే ఆడి 37/2 స్కోరుతో నిలిచినప్పటికీ.. ఆరంభం నుంచి వరుస విరామాల్లో వికెట్లు కోల్పోవడం ఒత్తిడిలో పడేసింది. ఓపెనర్లు లానింగ్ (13), షఫాలీ (4).. 17 పరుగులకే పెవిలియన్ చేరారు. కాస్త బ్యాట్ ఝుళిపిస్తున్న జెమీమా 11వ ఓవర్‌లో వెనుదిరగడంతో డీసీ 66/5 స్కోరుతో ఇక కష్టమే అనిపించింది. అయితే చివర్లో కాప్ జట్టును విజయతీరాలకు చేర్చే ప్రయత్నం చేసింది. 16వ ఓవర్‌లో 4,6,4తో 17 రన్స్ రాబట్టి ముంబై శిబిరంలో గుబులు రేపింది. ఇక గెలుపునకు 27 పరుగులు కావాల్సిన వేళ కాప్‌ను సివర్ అవుట్



చేయడం మ్యాచ్ పూర్తిగా ముంబై వైపు మళ్లింది. నికీ ప్రసాద్ కాస్త బ్యాట్ ఝుళిపించగా.. ఆఖరి ఓవర్‌లో 14 రన్స్ అవసరమయ్యాయి. అయితే సివర్ ఐదు పరుగులే ఇచ్చి ముంబైని సంబరాల్లో ముంచింది.

## హర్మన్ పోరాటం:

28/2.. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై తొలి 8 ఓవర్లలో చేసిన పరుగులివి. పేసర్ మరిజానె కాప్ ధాటికి ఓపెనర్లు హేలీ మాథ్యూస్ (3), యాస్తిక భాటియా (8) ఐదు ఓవర్లలోపే వెనుదిరిగారు. అయితే, పేలవంగా ఆరంభమైన వీరి ఇన్నింగ్స్ గౌరవప్రదమైన స్కోరు సాధించడానికి కెప్టెన్ హర్మన్ దూకుడే కారణం. హర్మన్‌కు సివర్ నుంచి కాస్త తోడ్పాటు లభించింది. ఆరంభంలో మాత్రం బౌలర్ల కట్టడితో హర్మన్, సివర్ పరుగుల కోసం చెమటోడ్చారు. దీంతో తమ డబ్ల్యూపీఎల్ కెరీర్‌లోనే రెండో నెమ్మదైన పవర్‌ప్లే (20)ను ముంబై నమోదు చేసుకుంది. కానీ ఓపిగ్గా అదను కోసం చూసిన ఈ జోడీ మధ్య ఓవర్లను తమకు అనుకూలంగా మార్చుకుంది. తొమ్మిదో ఓవర్‌లో సివర్ రెండు ఫోర్లతో స్కోరులో కాస్త కదలిక తెచ్చింది. ఇక పదో ఓవర్‌లో హర్మన్ 6,4తో పాటు తర్వాతి ఓవర్‌లో ఆమె హ్యాట్రిక్ ఫోర్లతో స్కోరుబోర్డు ఉరకలెత్తింది. తానే ఎక్కువగా స్ట్రయిక్ తీసుకుని ఎదురుదాడికి దిగిన కెప్టెన్ 33 బంతుల్లోనే అర్ధసెంచరీని పూర్తి చేసింది. మరో ఎండ్‌లో భారీ షాట్లు ఆడలేకపోయిన సివర్‌ను 15వ ఓవర్‌లో స్పిన్నర్ శ్రీచరణి అవుట్ చేసింది. దీంతో రెండో వికెట్‌కు 89 పరుగుల భారీ భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత ఒక్కసారిగా ముంబై ఇన్నింగ్స్ కూడా తడబడింది. 16వ ఓవర్‌లో అమేలియా కెర్ (2), సజన (0)లను పేసర్ జొనాసెన్ అవుట్ చేయడంతో ఢిల్లీదే పైచేయి అయ్యింది. అటు ఒత్తిడి పెరిగిన హర్మన్ భారీ షాట్‌కు యత్నించి సదర్లాండ్‌కు చిక్కింది. ఆఖరి ఓవర్‌లో 12 రన్స్ సాధించిన ముంబై ప్రత్యర్థికి 150 పరుగుల టార్గెట్‌ను విధించింది.



## స్కోరుబోర్డు

ముంబై: యాస్తిక (సి) జెమీమా (బి) కాప్ 8బీ హేలీ మాథ్యూస్ (బి) కాప్ 3బీ సివర్ (సి) మిన్ను (బి) శ్రీచరణి 30బీ హర్మన్ (సి) కాప్ (బి) సదర్లాండ్ 66బీ కెర్ (సి) షఫాలి (బి) జొనాసెన్ 2బీ సజన (ఎల్బీ) జొనాసెన్ 0బీ కమలిని (స్టంప్) సారా (బి) శ్రీచరణి 10బీ అమన్‌జోత్ (నాటౌట్) 14బీ సంస్కృతి (నాటౌట్) 8బీ ఎక్స్‌ట్రాలు: 8బీ మొత్తం: 20 ఓవర్లలో 149/7. వికెట్ల పతనం: 1-5, 2-14, 3-103, 4-112, 5-112, 6-118, 7-132. బౌలింగ్: కాప్ 4-0-11-2బీ శిఖా పాండే 4-0-29-0బీ సదర్లాండ్ 4-0-29-1బీ జొనాసెన్ 3-0-26-2బీ శ్రీచరణి 4-0-43-2బీ మిన్ను 1-0-10-0.

ఢిల్లీ: లానింగ్ (బి) సివర్ 13బీ షఫాలీ (ఎల్బీ) షబ్నిం 4బీ జొనాసెన్ (సి) యాస్తిక (బి) కెర్ 13బీ జెమీమా (సి అండ్ బి) కెర్ 30బీ సదర్లాండ్ (స్టంప్) యాస్తిక (బి) సైకా 2బీ కాప్ (సి) మాథ్యూస్ (బి) సివర్ 40బీ సారా (రనౌట్) 5బీ నికీ (నాటౌట్) 25బీ శిఖా (బి) సివర్ 0బీ మిన్ను (సి) సజన (బి) మాథ్యూస్ 4బీ శ్రీచరణి (నాటౌట్) 3బీ ఎక్స్‌ట్రాలు: 2బీ మొత్తం: 20 ఓవర్లలో 141/9. వికెట్ల పతనం: 1-15, 2-17, 3-37, 4-44, 5-66, 6-83, 7-123, 8-123. 9-128. బౌలింగ్: షబ్నిం 4-0-15-1బీ సివర్ బ్రంట్ 4-0-30-3బీ మాథ్యూస్ 4-0-37-1బీ కెర్ 4-0-25-2బీ సైకా 4-0-33-1.

## నితీశ్‌కు లైన్‌క్లియర్



బెంగళూరు: ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులకు శుభవార్త. ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ గాయం నుంచి పూర్తిగా కోలుకున్నాడు. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ సందర్భంగా నితీశ్ పక్కటెముకలనొప్పికి గురైన సంగతి తెలిసిందే. అయితే, నితీశ్ తాజాగా జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) నుంచి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందినట్టు సమాచారం. యోయో టెస్టు కూడా అతను పాస్ అయ్యాడట. దీంతో ఐపీఎల్‌లో ఆడేందుకు నితీశ్‌కు మార్గం సుగమమైంది. ఈ ఆంధ్ర క్రికెటర్ త్వరలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో చేరనున్నాడు.


## రోహిత్ శర్మకు ప్రమోషన్..!



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రమోషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత జట్టును విజేతగా నిలబెట్టడంతో ఇంకొన్నాళ్లు రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయానంతరం రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతాడని జోరుగా ప్రచారం జరిగింది. కానీ ఈ ఊహాగానాలకు రోహిత్ శర్మ చెక్ పెట్టాడు. తాను వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడం లేదని, వదంతులు వ్యాప్తి చేయవద్దని కోరాడు. కానీ ఎప్పటి వరకు జట్టులో కొనసాగుతాననే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. 2027 వన్డే ప్రపంచకప్ ఆడి రిటైర్మెంట్ తీసుకోవాలనే యోచనలో రోహిత్ శర్మ ఉన్నట్లు వార్తలు వచ్చాయి.మరోవైపు గతేడాది ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో దారుణంగా విఫలమైన రోహిత్ శర్మ.. ఆఖరి టెస్ట్ తుది జట్టు నుంచి స్వయంగా తప్పుకున్నాడు. దాంతో రోహిత్ టెస్ట్ కెరీర్ ముగిసిందని, ఇంగ్లండ్ పర్యటనకు అతను దూరంగా ఉంటాడని కూడా ప్రచారం జరిగింది. జస్‌ప్రీత్ బుమ్రానే టీమిండియా టెస్ట్ టీమ్ నడిపిస్తాడని అంతా భావించారు. కానీ ఛాంపియన్స్ ట్రోఫీ విజయం నేపథ్యంలో రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు ఓ జాతీయ మీడియా పేర్కొంది. బుమ్రా ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతుండటం కూడా ఇందుకు కారణంగా తెలుస్తోంది. అంతేకాకుండా ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో రోహిత్ శర్మ మెరుగ్గా రాణించాడు. దాంతో ఇంకొన్నాళ్లు రోహిత్ శర్మనే టెస్ట్ కెప్టెన్‌గా కొనసాగించాలని సెలెక్టర్లు నిర్ణయించారట. మరోవైపు 2027 వరకు ఫిట్‌గా ఉండేందుకు రోహిత్ శర్మ ఒక ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. టీమిండియా అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ సాయంతో రోహిత్.. ఫిట్‌నెస్, బ్యాటింగ్‌పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాడట. 'రోహిత్ ప్రణాళికలో నాయర్ పాత్ర చాలా కీలకం. అతనికి తెలివైన కోచ్‌గా మంచి పేరు ఉంది. అభిషేక్ నాయర్‌కు లెటెస్ట్ బ్యాటింగ్ టెక్నిక్, స్టైల్ బాగా తెలుసు. కేఎల్ రాహుల్ సహా భారత జట్టులో చాలా మంది ఆటగాళ్లు అతని సహకారం తీసుకున్నారు.'అని రోహిత్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే.

## ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు దారుణంగా విఫలం

### క్వార్టర్స్‌లోనే ఇంటి ముఖం పట్టిన లక్ష్య సేన్



భారత బ్యాడ్మింటన్ ఆటగాళ్ల వైఫల్యం కొనసాగుతోంది. ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు దారుణంగా విఫలమయ్యారు. మరోసారి టైటిల్ లేకుండానే ముగించారు. ప్రిక్వార్టర్స్‌లో వరల్డ్ నెంబర్ 2ను ఓడించి ఆశలు రేకెత్తించిన లక్ష్యసేన్.. క్వార్టర్స్‌లోనే ఇంటి ముఖం పట్టాడు. ఏకపక్షంగా సాగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో వరల్డ్ నెంబర్ 15 ర్యాంకర్ అయిన లక్ష్యసేన్ 10-21, 16-21 తేడాతో వరల్డ్ నెంబర్ 6.. లి షి ఫెంగ్(చైనా) చేతిలో ఓడిపోయాడు. ఫెంగ్‌పై గెలుపోటముల్లో 7-3తో మెరుగైన రికార్డ్ కలిగిన లక్ష్య సేన్ ఈ సారి అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు. కేవలం 17 నిమిషాల్లో తొలి గేమ్ విజయం సాధించిన ఫెంగ్.. రెండో గేమ్‌లోనూ జోరు కొనసాగించాడు. లక్ష్య పుంజుకున్నప్పటికీ చైనా ప్లేయర్ ఏ అవకాశం ఇవ్వలేదు. 37 షాట్ల సుదీర్ఘ ర్యాలీని గెలిచి లక్ష్య ఒక దశలో 10-8తో లీడింగ్‌లో నిలిచాడు. అయితే 14-14తో లక్ష్యసేన్‌ను సమం చేసిన చైనా ప్లేయర్ అదే జోరు కొనసాగించి మ్యాచ్‌ను త్వరగా ముగించాడు.గతేడాది మహిళల డబుల్స్‌లో సెమీఫైనల్ చేరి సంచలనం సృష్టించిన పుల్లెల గాయత్రి, ట్రీసా జాలీ జోడీ.. ఈ సారి క్వార్టర్స్‌లోనే వెనుదిరిగింది. గాయత్రి, ట్రీసా జోడీ 14-21, 10-21 తేడాతో రెండో సీడ్ షెంగ్సూ, టాన్ నింగ్(చైనా) చేతిలో ఓటమిపాలైంది. చైనా షట్లర్ల జోరు ముందు భారత జోడీ తేలిపోయింది. వరుస గేమ్‌ల్లో గెలిచిన చైనా జోడీ సెమీస్‌కు దూసుకెళ్లింది. ఈ టోర్నీలో వెటరన్ షట్లర్ పీవీ సింధు తొలి రౌండ్‌లోనే వెనుదిరిగింది. 16వ ర్యాంకర్ అయిన సింధు 21-19, 13-21, 13-21తో కిమ్ గ వున్ (కొరియా) చేతిలో ఓటమిపాలైంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక





# అరువు గొంతు కాదు అసలు గొంతే!

ముంబై బ్యూటీ పూజాహెగ్డే మళ్లీ బౌన్స్ బ్యాక్ అయ్యే పనిలో ఉన్న సంగతి తెలిసిందే. సౌత్ లో మళ్లీ అవకాశాలతో బిజీ అవుతోంది. కోలీవుడ్ , టాలీవుడ్ లో అవకాశాలు అందుకుంటోంది. ప్రస్తుతం సూర్యతో రెట్రో, విజయ్ 69వ చిత్రం జన నాయగన్కాంచన-4లో నటిస్తోంది. అలాగూ కూలీ చిత్రంలో ఐటం భామగాను అలరించబోతుంది. ఇవన్నీ సక్సెస్ అయితే పూజాహెగ్డేకి తిరుగుండదు. మళ్లీ మునుపటిలా బిజీ అయిపోతుంది. సక్సెస్ కోసం అమ్మడు చేతిలో ఉన్న ఏ ఒక్క అవకాశం వదులు కోవడం లేదు. నిరంతర శ్రమ జీవిగా మారుతుంది. ఇంత వరకూ డబ్బింగ్ విషయంలో ఇతర ఆర్టిస్టులపై ఆధారపడిన అమ్మడు తొలిసారి సొంత గాత్రం వినిపించడానికి రెడీ అవుతోంది. రెట్రో సినిమా కోసం తానే స్వయంగా డబ్బింగ్ చెబుతుందిట. దీనిలో భాగంగా అమ్మడు ట్రైనర్ సమక్షంలో తమిళ్ నేర్చుకుంటుంది. ఇతర సినిమా షూటింగ్ లలో పాల్గొంటూనే ఖాళీ సమయంలో తమిళ్ ప్రాక్టీస్ పై దృష్టి పెడుతుంది. ట్రైనింగ్ సహా భాషపై పట్టు రాగానే పూజాహెగ్డే డబ్బింగ్ పనులు మొదలు పెడుతుందని సమాచారం. రెట్రో కి డబ్బింగ్ సెట్ అయితే గనుక లైన్ లో ఉన్న మిగతా చిత్రాలకు తానే డబ్బింగ్ చెప్పే అవకా శాలున్నాయి. డబ్బింగ్ చెప్పడం పై పూజాహెగ్డే సంతోషాన్ని వ్యక్తం చేసింది. తమిళ్ లోనే కాకుండా ఇతర భాషల చిత్రాల్లో కూడా తానే స్వయంగా డబ్బింగ్ చెబుతానని తెలిపింది. కీర్తి సురేష్, రష్మికా మందన్నా లాంటి వారు సొంతంగా డబ్బింగ్ చెప్పుకోవడం ప్రొఫెషనల్ గా వాళ్లకు ఎంతో కలిసొచ్చింది. వాళ్ల పాత్రలకు వాళ్లే డబ్బింగ్ చెప్పడంతో తెరపై పాత్రలు పండటానికి ఎంతో ఆస్కారం ఉంటుంది. ఆ విషయంలో పూజాహెగ్డే కాస్త ఆలస్యం చేసింది.




# నిర్మాతగా మారిన సమంత.. తొలి సినిమా విడుదలకు రెడీ

ప్రముఖ కథానాయిక సమంత గత కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు. ప్రస్తుతం నటిస్తున్న సినిమాలేవీ సెట్స్ మీద లేవు. తెలుగులో విజయ్ దేవరకొండతో కలిసి నటించిన 'ఖుషీ' తరువాత ఆమె మరో చిత్రం అంగీకరించలేదు. ప్రస్తుతం ఈ కథానాయిక తన ఆరోగ్యంపైనే దృష్టి పెట్టింది. త్వరలోనే పూర్తి ఫిట్‌నెస్‌తో కొత్త ప్రాజెక్టులు అంగీకరించనుందని సమాచారం. ఇదిలా ఉండగా సమంత నిర్మాతగా మారి సినిమాలు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. తన సొంత నిర్మాణ సంస్థ ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ నిర్మాణంలో తొలి ప్రాజెక్ట్‌గా 'శుభం' పేరుతో ఓ తెలుగు చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో ఆమె పూర్తి స్థాయి నిర్మాతగా అడుగుపెడుతున్నారు. వసంత్ మరిగంటి అందించిన కథతో సినిమా బండి ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పూర్తి వినోదాత్మకంగా ఉండటంతో పాటు ఈ చిత్రంలో పలు థ్రిల్లింగ్ అంశాలు కూడా ఉన్నాయని యూనిట్ చెబుతోంది. సి.మల్గిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్,శ్రావణిలు ఈ చిత్రంలో ముఖ్య పాత్రలో కనిపిస్తారు.
త్వరలోనే ఈ చిత్రం థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా మృదుల్ సుజిత్‌సేన్, ప్రొడక్షన్ డిజైనర్‌గా రామ్‌చరణ్ తేజ్, ఎడిటర్‌గా ధర్మేంద్ర కాకర్లాడ్‌లు వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే తెలుస్తాయి.


# 'కోర్ట్' సినిమా బ్యూటీ .. కాకినాడ శ్రీదేవి హాట్ టాపిక్!

కాకినాడ శ్రీదేవి .. 'కోర్ట్' సినిమా చూసినవారికి ఈ బ్యూటీని కొత్తగా పరిచయం చేయవలసిన అవసరం లేదు. ఈ సినిమాకి సంబంధించిన ఇంటర్వ్యూలలో .. ఈవెంట్స్ లో ఈ అమ్మాయిని చూశారు గానీ పెద్దగా పట్టించుకోలేదు. గ్లామరస్ గా కనిపించలేదు గానీ, ఏదో ప్రత్యేకమైన ఆకర్షణ మాత్రం ఉందని అనుకున్నారు. అయితే నిన్న విడుదలైన ఈ సినిమాకి వెళ్లినవాళ్లు ఈ అమ్మాయికి అభిమానులు కాకుండా బయటకి రాలేకపోయారు. అందుకు కారణం ఆ అమ్మాయి సహజమైన నటన అనే చెప్పాలి. శ్రీదేవి ఇంతకుముందు ఒకటి రెండు సినిమాలలో చిన్న చిన్న వేషాలు వేసిందట .. ఈ విషయాన్ని ఇంటర్వ్యూలలో తనే చెప్పింది. కాకపోతే ఆ సినిమాలను ఇప్పుడు చూస్తేనే తప్ప మనం గుర్తుపట్టలేం. కాకినాడలో ఇంటర్ చదువుకుంటూ .. రీల్స్ చేసుకుంటూ వెళుతున్న ఈ అమ్మాయికి ఈ సినిమా నుంచి ఛాన్స్ వెళ్లింది. అయితే వచ్చిన అవకాశాన్ని ఈ బ్యూటీ వదులుకోలేదు. 'జాబిల్లి'గా తన పాత్రలో గొప్పగా నటించింది. ఎంతో అనుభవం ఉన్న ఆర్టిస్ట్ ల కళ్లతోనే హావభావాలను పలికించింది. చందు కాల్ చేసినప్పుడు బ్యాగులో ఫోన్ లిఫ్ట్ చేస్తూ దొరికిపోయే సీన్ లో .. తాను ఏ తప్పూ చేయలేదని తల్లిని హత్తుకునే సీన్లో .. కోర్టులో చందును చూసి ఉద్వేగానికి లోనయ్యే సన్నివేశంలో .. క్లైమాక్స్ సీన్ లోను ఆ అమ్మాయి నటనను మరచిపోలేము. ముఖ్యంగా ఓ పెళ్లికి వెళ్లినప్పుడు, మేడపైకి రమ్మని చందుకు కళ్లతో చేసే 'సైగ' ఒక్కటి సరిపోతుంది .. ఆమె మంచి ఆర్టిస్ అవుతుందని చెప్పడానికి.
సాధారణంగా మలయాళ సినిమాలలో ఇలాంటి ఒక నటనను మనం చూస్తూ ఉంటాము. హీరోయిన్ గా తొలి సినిమాలోనే అలాంటి నటనను ప్రదర్శించడం తన టాలెంటుకు నిదర్శనం. కథ .. స్క్రీన్ ప్లే .. సంగీతం పరంగా 'కోర్ట్' మెప్పించిందనడంలో ఎలాంటి సందేహం లేదు. శివాజీ .. ప్రియదర్శి .. తరువాత ఎక్కువ మార్కులు శ్రీదేవికే దక్కుతాయి. తనే ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణ. కాకినాడ అమ్మాయి ఇంత గొప్పగా చేసిందా అని చెప్పుకుంటున్నారు. అంజలి .. స్వాతి .. ఆనంది వంటి తెలుగు హీరోయిన్స్ తరువాత, ఆ స్థాయిలో శ్రీదేవి జెండా ఎగరేస్తుందేమో చూడాలి.



# 'రాబిన్‌హుడ్' నుంచి డేవిడ్ వార్నర్ ఫస్ట్ లుక్ విడుదల!

టాలీవుడ్ యువ నటుడు నితిన్, వెంకీ కుడుముల కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. 'భీష్మ' సినిమా తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ మూవీ వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా మార్చి 28న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. అయితే, ఈ మూవీలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన ఫస్ట్‌లుక్‌ను నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేసింది. "బౌండరీ నుంచి బాక్సాఫీస్‌కు వస్తున్న వార్నర్‌కు భారత సినిమాకు స్వాగతం" అంటూ వార్నర్ ప్రత్యేక పోస్టర్‌ను పంచుకుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నితిన్ సరసన శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.






# నితిన్ కోసమే చేశా.. గుత్తా జ్వాల

బ్యాడ్మింటన్ లో స్టార్ క్రీడాకారిణిగా రాణించిన గుత్తా జ్వాలా హీరో నితిన్ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ లో కనిపించిన విషయం తెలిసిందే. గుండెజారి గల్లంతయ్యిందే సినిమాలోని ఈ స్పెషల్ సాంగ్ తాను చేయడానికి కారణం హీరో నితన్ అని గుత్తా జ్వాలా చెప్పుకొచ్చారు. తాజాగా ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో గుత్తా జ్వాలా ఈ విషయాన్ని వెల్లడించారు. నితిన్ కోసం, ఆయన పట్టుబట్టడం వల్లే ఆ సాంగ్ చేశానని తెలిపారు. బ్యాడ్మింటన్ లో రాణిస్తుండగా, ఆ తర్వాత కూడా తనకు సినిమా అవకాశాలు వచ్చాయని చెప్పారు. అయితే, తనకు సినిమాలపై ఆసక్తిలేదని సున్నితంగా తిరస్కరించానని వివరించారు.సినిమా ఇండస్ట్రీలో తనకు చాలామంది స్నేహితులు ఉన్నారని, వారిని చూస్తే సినిమా రంగంలో ఎలా ఉండాలో తెలుస్తుందని గుత్తా జ్వాలా వివరించారు. సినిమాల్లో రాణించాలంటే సిగ్గు పడకూడదని, అది తనవల్ల కాదని చెప్పారు. ఎప్పుడో చేసిన సాంగ్ షూటింగ్ గురించి ఇప్పుడు మాట్లాడినా ఏదోలా అనిపిస్తుందని అన్నారు. చాలా విషయాల్లో సర్దుకుపోవాల్సి వస్తుందని వివరించారు. తన మనస్తత్వానికి అది సరిపడదని తెలిపారు. బ్యాడ్మింటన్ లో పది గంటలు ప్రాక్టీస్ చేస్తే తర్వాత విశ్రాంతి తీసుకునే వీలుంటుందని, సినిమాల్లో అయితే 24 గంటలూ ఏదో ఒక పని ఉంటుందని గుత్తా జ్వాలా చెప్పుకొచ్చారు.

# 'కన్నప్ప'ను నడిపించింది కచ్చితంగా శివలీలనే : మంచు విష్ణు

మంచు విష్ణు కథానాయకుడిగా 'కన్నప్ప' సినిమా రూపొందుతోంది. ఏప్రిల్ 25వ తేదీన ఈ సినిమాను భారీస్థాయిలో విడుదల చేయనున్నారు. తాజాగా 'గ్రేట్ ఆంధ్ర'కి మంచు విష్ణు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ సినిమాను గురించి అనేక విషయాలను ప్రస్తావించారు. "ఈ సినిమా కోసం తనికెళ్ల భరణి గారు కథను ఇచ్చారు. చాలా కాలంగా ఈ ప్రాజెక్టుపై పనిచేస్తూ వచ్చాము. సీనియర్ రైటర్స్ అభిప్రాయాలను, సూచనలను తీసుకున్నాము" అని అన్నారు. "ఈ సినిమా పరిధి పెరుగుతూ వెళ్లడం వలన నా ఒక్కడి బలం సరిపోదని అనిపించింది. అందువల్లనే అక్షయ్ కుమార్, మోహన్ లాల్, ప్రభాస్ గారి లాంటి వారిని తీసుకోవడం జరిగింది. అందరూ కూడా నాన్నగారి పట్ల గల గౌరవంతోనే ఈ సినిమాను చేశారు. ప్రభాస్ గారు శివుడిగా కనిపిస్తారనే అంతా అనుకున్నారు. కానీ ప్రభాస్ గారు చేసిన పాత్ర ఆయన ఎంచుకున్నదే" అని చెప్పారు. "ఈ సినిమాలో మోహన్ లాల్ పాత్ర చూసి అంతా షాక్ అవుతారు. అంతగా ఆ ఎపిసోడ్ హైలైట్ గా నిలుస్తుంది. నేను పాన్ ఇండియా సినిమా చేయాలి... భారీ వసూళ్లు రాబట్టాలి అనే ఆలోచనతో ఈ సినిమా చేయలేదు. 'కన్నప్ప' కథ పట్ల ప్రేమతో చేశాను. ఈ సినిమా కోసం ఇంతమంది అతిరథమహారథులు పని చేయడం చూస్తే, ఇది కచ్చితంగా శివలీలనే అనిపించింది. ఆయన అనుగ్రహంతోనే ఈ సినిమాను ఇంత బాగా తీయగలిగాము" అని అన్నారు.

